




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 75 | ది.25-5-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


## తిరుమలలో భక్తుల అధిక రద్దీ

● జూన్ 30 వరకు శుక్ర, శని, ఆది వారాలలో వి.ఐ.పి బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల,మే 24 (వార్తాప్రభ) :** వేసవి సెలవులు ముఖ్యంగా ఎలక్షన్లు పూర్తికావడం, విద్యార్థుల పరీక్షల ఫలితాలు విడుదలైన నేపథ్యంలో, తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతున్నది. ముఖ్యంగా, శుక్ర, శని, ఆదివారాలలో సామాన్య భక్తుల రద్దీ వలన, వారు దర్శనానికి సుమారు 3040 గంటల సమయం వరకు క్యూ లైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. సామాన్య భక్తులకు త్వరితగతిన శ్రీవారి దర్శనం కల్పించేందుకు జూన్ 30వ తేదీ వరకు శుక్ర శని, ఆది వారాలలో బ్రేక్ దర్శనం రద్దు చేయబడినది. ఇందుకుగాను, సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ మార్పును గమనించి భక్తులు టిటిడికి సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## రామగుండం -మణుగూరు రైల్వే కోల్ కారిడార్.. కేంద్రం గ్రీన్‌సిగ్నల్




**రామగుండం,మే 24 (వార్తాప్రభ) :** రామగుండం- మణుగూరు రైల్వే స్టేషన్ల మధ్య ప్రత్యేక రైల్వే కోల్ కారిడార్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందు కోసం భూ సేకరణ చేపట్టాలని ఆదేశాలు ఇచ్చింది. సింగరేణి గనులు విస్తరించిన ప్రాంతాల్ని కలుపుతూ నిర్మించే ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 2, 911 కోట్ల రూపాయలుగా ఉంది. ప్రస్తుతం బొగ్గును కాజీపేట మీదుగా ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు. ఈ కొత్త లైన్ నిర్మాణంతో దూరంతో పాటు బొగ్గు రవాణా వ్యయం కూడా తగ్గబోతుంది. పెద్దపల్లిఉమణుగూరు రైల్వే లైన్? 207 కిలో మీటర్ల పరిధిలో సింగరేణి కోల్ బెల్ట్‌లను కలుపుతూ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రైల్వే లైన్? నిర్మాణం చేపట్టనున్నారు. కాగా, ఇప్పటికే నాలుగు జిల్లాల్లో ప్రధాన రైల్వే స్టేషన్లను కూడా గుర్తించినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ లైన్? నిర్మాణం పూర్తైతే ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క, సారలమ్మ దేవతలను సందర్శించడం కూడా సులువవుతుంది. ప్రస్తుతం మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన ప్రయాణికులు భద్రాద్రి కొత్తగూడెం వెళ్లాలంటే కాజీపేట మీదుగా తిరిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పాడింది. కొత్త రైల్వే లైన్? పూర్తైతే పెద్దపల్లి నుంచి నేరుగా ములుగు, భూపాలపల్లి మీదుగా కొత్తగూడెం వెళ్లే అవకాశం ఉంది. ఈ క్రమంలో వందల కిలో మీటర్ల దూరం తగ్గిపోతుంది. దీంతో పాటు ఈ జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధి కూడా చెందుతుంది.

## భారీగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు?

● అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 38 వేల 865 ఓట్లు

● అత్యల్పంగా నరసాపురంలో 15 వేల 320 ఓట్లు




**అమరావతి ,మే 24 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో 5 లక్షల 39 వేల 189 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. జూన్ 4వ తేదీన ఆయా జిల్లాల్లో ఎన్ని టేబుల్స్ వేసి లెక్కించాలనే అంశంపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 38 వేల 865 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్ కాగా తర్వాత స్థానంలో నంద్యాల జిల్లా ఉంది. ఇక్కడ 25 వేల 283 పోస్టల్ బ్యాలెట్లు ఓట్లు వేశారు. మూడో స్థానంలో కడప జిల్లా నిలిచింది. ఇక్కడ 24 వేల 918 పోస్టల్ బ్యాలెట్లు పడ్డాయి. అత్యల్పంగా నరసాపురంలో 15 వేల 320 పోస్టల్ బ్యాలెట్లు ఓట్లు పోల్ అయ్యాయి. పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల వివరాలు జిల్లాల వారీగా వచ్చాయి. దాంతో జిల్లాల్లో ఎన్ని టేబుల్స్ ఏర్పాటు చేయాలి.? ఒక్కో టేబుల్‌లో ఎన్ని లెక్కించాలని అనే అంశంపై రిటర్నింగ్ అధికారులకు కేంద్ర ఎన్నికల కమీషన్ సమాచారం ఇచ్చింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించి ఎన్నికల సంఘానికి తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి చేసింది. రిటర్నింగ్ అధికారి సీల్, సంతకం లేకున్నా పరిగణలోకి తీసుకోవాలని ఈసీని తెలుగుదేశం పార్టీ కోరింది. ఇందుకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా మౌఖికంగా అంగీకారం తెలిపారు. దానికి సంబంధించి లిఖితపూర్వకంగా ఉత్తర్వులు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ కోరింది. డిక్లరేషన్‌పై గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేసిన సీల్ లేకపోయినా పరిగణలోకి తీసుకోవాలని కోరుతుంది. రిటర్నింగ్ అధికారి ఫాసిమెయిల్, గెజిటెడ్ ఆఫీసర్ సంతకం బాధ్యత ఎన్నికల కమీషన్ తీసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు భారీగా నమోదవడంతో అధికార వైసీపీలో కలవరం మొదలైంది. ఆ ఓట్లు తమకు మైనస్ అవుతుందని సందేహిస్తోంది. గతంలో కంటే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా నమోదయ్యాయి.

## మంచి ఉపన్యాసకులు కావాలనుకుంటున్నారా ?

● రెండు రోజుల పాటు ఉచిత వక్త శిక్షణా తరగతులు



**గుంటూరు, మే 24 (వార్తాప్రభ) :** మంచి ఉపన్యాసకులు కావాలనుకునే వారి కోసం "మే నెల 30,31తేదీలలో రెండు రోజుల పాటు గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, నెక్కల్లు గ్రామం లోని అబ్బూరి కోటేశ్వరరావు గారి ధ్యాన మందిరం లో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం లో హాజరు అయ్యే వారికి ఉచిత వసతి మరియు బోజన ఏర్పాటు మరియు మెటీరియల్ తో పరిపూర్ణ శిక్షణ మరియు సర్టిఫికేట్ ఇవ్వబడునన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో హాజరు కావాలని కోరుకునే వారు మే 29 వ తేదీ సాయంత్రం కల్లా వేదిక వద్దకు మూడు రోజుల కు సరిపడా బట్టలు ఏర్పాటు తో ఉండవలెనన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో మంచి ఉపన్యాసకులు కావటమే కాక వ్యక్తిత్వ వికాస బోధనలు కూడా ప్రము ఖ సైకాలజిస్ట్ లచే శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణా తరగతులలో హాజరు కావాలని కోరుకునే వారు వెంటనే మీ పేరు నమోదు చేసుకొన వలెనని వారు ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కింది వారి వద్ద శిక్షణకు రావాలనుకునే వారు తక్షణమే తమ పేర్లను నమోదు చేయించుకోవాల్సిందిగా డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు కోరారు. మరిన్ని వివరాలకు సేతు రామేశ్వర రెడ్డి (9491509440), ఏం. ధనరాజ్ (9491710716), జి రవి కుమార్ (9000809409),వి. చైతన్య లక్ష్మి (9985158466) లను సంప్రదించవచ్చని డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు(9030644440) తెలిపారు.

## రేవంత్ కేబినెట్ లో కొత్త మంత్రులు - అనూహ్య ఎంపిక...!!



**తెలంగాణ,మే 24 (వార్తాప్రభ) :** తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. చాలా రోజులుగా ఆశావాహులు నిరీక్షిస్తున్న మంత్రివర్గ విస్తరణ పైన అడుగులు పడుతున్నాయి. జూలై, ఆగస్టులోనే పంచాయితీ ఎన్నికల నిర్వహణ దిశగా కసరత్తు జరుగుతోంది. దీంతో, తన మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని రేవంత్ భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెల్లడి తరువాత తన మంత్రివర్గ విస్తరణకు వీలుగా రేవంత్ హైకమాండ్ అనుమతి తీసుకున్నట్లు తెలుస్తోంది.

**కేబినెట్ విస్తరణ..** పంచాయితీ ఎన్నికలకు ముందే మంత్రివర్గ విస్తరణ ..నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. జూన్ ద్వితీయార్థంలో మంత్రివర్గ విస్తరణ ఉండే ఛాన్స్ కనిపిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్ లో సీఎంతో సహా 12 మంది ఉన్నారు. మరో ఆరుగురికి ఛాన్స్ ఉంది.ప్రస్తత కేబినెట్ లోహైదరాబాద్ నుంచి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేలు ఎవరు లేరు. బీఆర్ఎస్ నుంచి ఎవరైనా వస్తే వారికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు, ఎమ్మెల్యేల పనితీరు ఆధారంగా పదవులు ఉంటాయని గతంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు చెప్పుకొచ్చారు.

**ఛాన్స్ దక్కేదెవరికి :** కొత్తగా ఛాన్స్ ఆశిస్తున్న వారిలో రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్‌మోహన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ రేసులో ఉన్నారు. నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలకు ఈ సారి మంత్రివర్గంలో ప్రాధాన్యత దక్కే అవకాశం ఉంది. ఆదిలాబాద్ నుంచి గడ్డం వినోద్, వివేక్ సోదరుల మధ్యే మంత్రి పదవికి పోటీ నెలకొంది. ఇద్దరూ దిల్లీలో అగ్రనేతలను కలిసినట్లు తెలుస్తోంది. తనకు అవకాశం ఇస్తారని వివేక్ ధీమాతో ఉన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు కూడా ప్రయత్నిస్తున్నారు. కీలకమైన హోం శాఖ ఎవరికైనా అప్పగిస్తారా లేక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దనే ఉంచుకుంటారా అనే చర్చ కూడా సాగుతోంది.

**రోహిత్ కు ఛాన్స్ :** క్యాబినెట్ లోకి యువ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కు ఛాన్స్ ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు ఢిల్లీ పెద్దల నుండి హామీ దక్కినట్లు సమాచారం. యువకులకు మంత్రివర్గంలో పీట వేయాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా కేసి వేణు గోపాల్ నుండి మైనంపల్లి రోహిత్ కు ఫోన్ వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. మంత్రి వర్గంలో చోటు లభిస్తే అతిపిన్న వయస్కుడిగా రోహిత్ రికార్డ్ సృష్టించనున్నారు. ఈ క్రమంలోనే వందకుపైగా ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.

## వారిని ఇప్పుడు నియమించొద్దు

● యూపీఎస్సీ చైర్మన్‌కు చంద్రబాబు లేఖ



**గుంటూరు,మే 24 (వార్తాప్రభ) :** యూపీఎస్సీ చైర్మన్ డాక్టర్ మనోజ్ సోనీకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం లేఖ రాశారు. ఐఏఎస్‌కు రాష్ట్ర కేడర్ ఆఫీసర్ల ఎంపిక కార్యక్రమాన్ని మోడల్ కోడ్ ఉన్నప్పుడు చేయడం సముచితం కాదని చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చే వరకు నియమించొద్దని యూపీఎస్సీని చంద్రబాబు కోరారు. వారి ప్రమోషన్స్ ముఖ్యమంత్రి కార్యాలయంలోని వారికే పరిమితం చేశారన్నారు. ఇప్పుడు కూడా జాబితా తయారీలో పారదర్శకత లేదని అన్నారు. ఈ అంశాన్ని పునః పరిశీలించాలని యూపీఎస్సీ చైర్మన్‌ను చంద్రబాబు నాయుడు కోరారు. అయితే ఏపీ సార్వత్రిక ఎన్నికల తర్వాత వైద్య పరీక్షల కోసం చంద్రబాబు అమెరికా వెళ్లిన విషయం తెలిసిందే. మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేస్తుంటే ఆయనకు ఎదురెల్లి టీడీపీ పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు అడ్డుకున్నారు. అయితే ఆ తర్వాత అతనిపై పిన్నెల్లి, అతని అనుచరులు గొడ్డళ్లతో తీవ్రంగా దాడి చేసి గాయపరిచారు. ఆయనను చంద్రబాబు రెండు రోజుల క్రితం అమెరికా నుంచే ఫోన్ చేసి పరామర్శించారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తప్పకుండా విజయం సాధిస్తుందన్న ధీమాలో చంద్రబాబు ఉన్నారు. విదేశీ పర్య టనను ముగించుకొని నాలుగైదు రోజుల్లో ఏపీకి వస్తారని సమాచారం. ఆ తర్వాత ఎన్నికల ఫలి తాలు, రాష్ట్రంలో ఉన్న పరిస్థితులపై పార్టీ కేడర్‌తో చంద్రబాబు సమీక్షించనున్నట్లు తెలుస్తోంది.


## నేడే ఢిల్లీలో లోక్‌సభ ఎన్నికలు..



**న్యూఢిల్లీ,మే 24 (వార్తాప్రభ) :** ఆరో దశలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో లోక్‌సభ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఢిల్లీలోని ఏడు లోక్‌సభ నియోజకవర్గాలకు నేడు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికలను బీజేపీ, ఆప్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. మెజార్టీ స్థానాలను గెలిచేందుకు ఈ రెండు పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. గత ఎన్నికల్లో ఏడు స్థానాల్లోనూ భారతీయ జనతా పార్టీనే గెలుపొందింది. ఈ ఎన్నికల్లోనూ కూడా అన్ని స్థానాల్లో గెలుపొందాలని బీజేపీ తీవ్ర ప్రయత్నం చేస్తోంది. ఆప్ కూడా అదే స్థాయిలో పోరాటం చేస్తోంది. అయితే ఇండియా కూటమిలో భాగంగా ఆప్ 4 స్థానాల్లో, కాంగ్రెస్ మూడు స్థానాల్లో పోటీ చేస్తుంది. ఏడు లోక్‌సభ స్థానాలకు గానూ 162 మంది బరిలో ఉన్నారు. అత్యధికంగా నార్త్ ఈస్ట్ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీ రెండు ర్యాలీలు నిర్వహించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, స్మృతి ఇరానీ, పీయూష్ గోయల్, సీఎంలు యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామీ, ప్రమోద్ సావంత్ ఢిల్లీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ తరపున ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, సచిన్ పైలట్‌తో పాటు పలువురు సీనియర్లు ప్రచారం నిర్వహించారు. మధ్యంతర బెయిల్‌పై విడుదలైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ రోడ్ షోలు నిర్వహించారు. కేజ్రీవాల్ జైల్లో ఉన్నప్పుడు ఆప్ సీనియర్లు అతిషి, సౌరభ్ భరద్వాజ్, సంజయ్ సింగ్, గోపాల్ రాయ్ బహిరంగ సభలు నిర్వహించి, ఆప్‌కు ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నార్త్ ఈస్ట్ ఢిల్లీ నియోజకవర్గం నుంచి కన్హయ్య కుమార్ కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారు. రెండు సార్లు ఎంపీగా గెలుపొందిన బీజేపీ అభ్యర్థి మనోజ్ తివారీపై కన్హయ్య కుమార్ బరిలో ఉన్నారు. వీరిద్దరూ కూడా బీహార్‌కు చెందిన వారే కావడం విశేషం. ఇక గత ఎన్నికల్లో బీజేపీ తరపున గెలిచిన ఎంపీల్లో మనోజ్ తివారీకి మాత్రమే మళ్లీ పోటీ చేసే అవకాశం దక్కింది. ఈస్ట్ ఢిల్లీ నుంచి గౌతమ్ గంభీర్ పోటీ చేయడం లేదు. ఆయన స్థానంలో హర్ష్ మల్హోత్రా పోటీ చేస్తున్నారు. ఆప్ తరపున కుల్దీప్ కుమార్ బరిలో ఉన్నారు.

## మధ్యవర్తిత్వం ద్వారా సులువుగా కేసులు పరిష్కరించుకోవచ్చు

● మీడియేషన్ అధికారులు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధీర్ కుమార్ జైన్ సతీమణి నగీన జైన్, ఢిల్లీ ఫ్యామిలీ కోర్టు జడ్జి హరీష్ దుదాని












**విజయవాడ, మే 24 (వార్తాప్రభ) :** బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో కేసులు సులువుగా పరిష్క రించెందుకు మీడియేషన్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు విజయవాడ రెండవ రెండవ అదనపు జిల్లా మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, పి.భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మండల న్యాయ సేవా అధికార సంస్థ, ఆర్బిట్రేటర్ ద్వారా కేసులు ఎలా పరిష్కరించుకుంటున్నారో.. అదేవిధంగా మధ్యవర్తిత్వం ద్వారా కూడా కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ మధ్యవర్తిత్వ కేసుల పరిష్కారం వెస్టన్ కంట్రీస్ లో ఎక్కువగా అమలు జరుగుతుంది. ఈ విధానం మనదేశంలో తక్కువగా అమలు జరుగుతుందని అన్నారు. ప్రపంచంలో సుమారు 5000కోట్లు కేసులు పెండింగ్లో ఉన్నాయని, అవి పరిష్కరించాలంటే సుమారు 300 సంవత్సరాలు పట్టవచ్చని న్యాయమూర్తి భాస్కర్ రావు తెలియజేశారు. సెక్షన్ 89 కు సవరణలు చేయడం వలన మధ్యవర్తిత్వం ద్వారా మరింత సులువుగా కేసులు పరిష్కరించవచ్చు అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న ముఖ్యఅతిథి ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్. జస్టిస్ సుధీర్ కుమార్ జైన్ సతీమణి నగీనా జైన్ మాట్లాడుతూ క్లైంట్స్ ఇరువురిని పిలిపించి సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా ఇరువురితో చర్చించి పరిష్కరించేం దుకు న్యాయవాదులు కృషి చేయాలన్నారు. మధ్యవర్తి ద్వారా పరిష్కరించిన కేసులను కోర్టులో న్యాయమూర్తి సమక్షంలో కొట్టి వేయబడతాయని చెప్పారు. మరో ముఖ్య అతిథి ఢిల్లీ ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి హరీష్ దుదాని మాట్లాడుతూ మధ్యవర్తిత్వపు కేసులకు సంబంధించి సెక్షన్ 89 చేసిన సవరణలు వల్ల మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించిన, పరిష్కరించబడని కేసులకు కూడా న్యాయవాదులకు ఫీజు చెల్లించబడుతుందని ఆయన తెలిపారు. ఈ ఫీజు గతంలో కన్నా ఇప్పుడు అధికంగా ఉన్నాయన్నారు. మధ్యవర్తిత్వపు కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు న్యాయవాదులు అడిగిన సందేహాలను న్యాయమూర్తి దుదాని నివృత్తి చేశారు. అనంతరం ముఖ్య అతిథులు నగీన జైన్ ను బార్ మహిళా సెక్రటరీ తోపాటు మహిళా కార్య సభ్యులు శాలువాతో సత్కరించారు. మరో ముఖ్య అతిథి దుదాని, గౌరవ అతిథి, రెండవ అదనపు జిల్లా జడ్జి భాస్కర్ రావును బార్ జనరల్ సెక్రెటరీ ఏ. శివరాం ప్రసాద్, కార్యవర్గ సభ్యులు శాలువాతో సత్కరించారు. న్యాయ సేవాధికారి సంస్థ ఫస్ట్ నెంబర్, సీనియర్ న్యాయవాది హజరత్ గుప్తా వందన సమర్పణ చేశారు.

## ఆడబిడ్డల ఉసురు తగులుతుంది : వైఎస్ షర్మిల రెడ్డి



**విజయవాడ,మే 24 (వార్తాప్రభ) :** సీఎం జగన్ మోహన్ రెడ్డి పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో షర్మిల కడప ఎంపీగా పోటీచేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ఎన్నికల్లో గెలుపుపై షర్మిల భారీ ఆశలు పెట్టుకున్నారు. జగన్ తనకు సొంత అన్నఅయి కూడా వైఎస్సార్సీపీ కేడర్‌తో అసభ్యంగా తిట్టించారని ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఏపీలోని ఓ పాఠశాలలో 13 ఏళ్ల బాలికపై ఆమె సీనియర్ అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనను ఉద్దేశిస్తూ షర్మిల శుక్రవారం ఎక్స్(ట్విట్టర్) వేదికగా సీఎం జగన్‌పై షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "జగన్ నీకు సిగ్గుందా.. ఆడబిడ్డల ఉసురు తగులుతుంది. నా అక్కలూ, నా చెల్లెమ్మలు, నా తల్లులూ, నా అవ్వలూ అంటూ జబ్బలు చరిచి..మైకుల ముందు గొంతు చించుకుని మొసలి కన్నీరు, ఫేక్ ప్రేమలూ నటించే ముఖ్యమంత్రి గారు..మన రాష్ట్రంలో, మీ పాలనలో మహిళల భద్రతకు, బతుకులకు పట్టిన పీడా, దేశమంతా చెప్పుకుంటోంది. లండన్ వీధుల్లో పొర్లుదండాల మధ్య విహరిస్తున్న మీకు, ఇక్కడి ఆర్తనాదాలు, హాహాకారాలు వినపడవు. రాష్ట్రానికి ఈ అత్యున్నత ర్యాంకులు మీ వల్ల రావు. మీరు, మీ మహిళా మంత్రులు, నాయకురాళ్లు సిగ్గుతో తలవంచుకుంటారో..సిగ్గులేకుండా మిన్నకుండిపోతారో ప్రజలు గమనిస్తున్నారని షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వార్తాప్రభ - పంచాంగం

**శనివారము, మే 25, 2024**



**రాహుకాలం** - 08:58 నుండి 10:35 వరకు
**యమగండం** - 13:51 నుండి 15:29 వరకు
**అమృత ఘడియలు** - లేవు
**దుర్ముహూర్తం** - 05:33 నుండి 07:16 వరకు
**తిథి** - విదియ 18:59 వరకు
**నక్షత్రం** - జ్యేష్ఠ 10:35 వరకు

## వార్తాప్రభ - రాశిఫలాలు




ఏ రాశివారికి అనుకూల ఫలితాలున్నాయి...ఏ రాశులవారికి ప్రతికూల ఫలితాలున్నాయో ఇక్కడ తెలుసుకోండి...

**మేష రాశి..** ఈ రోజు ఒత్తిడితో కూడిన రోజుగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దు. మీ ఆలోచనలను ఇతరులపై రుద్దకండి. అవసరం లేకుంటే ఈరోజు పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకోవద్దు. తోబుట్టువుల విషయంలో కొన్ని ఆందోళనలు ఉండవచ్చు

**వృషభ రాశి..** ఈ రోజు మీకు చాలా అనుకూలమైన రోజు. ఉద్యోగులు కార్యాలయంలో కొత్త మార్పులు గమనిస్తారు. ఉన్నతాధికారుల నుంచి మీకు సహకారం అందుతుంది. మీ జీవిత భాగస్వామి ప్రవర్తనతో సంతోషంగా ఉంటారు. మీ బలహీనతలను గుర్తించి వాటిని అధిగమించేందుకు కృషి చేయాలి.

**మిథున రాశి..** ఈరోజు అప్పులు చెల్లించేస్తారు. నిరుద్యోగులు మంచి ఉద్యోగంలో స్థిరపడతారు. కార్యాలయ పనుల్లో బిజీగా ఉంటారు. ప్రతికూల ధోరణులు ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండండి. పిల్లల ప్రవర్తనతో సంతోషిస్తారు. ముక్కు, చెవులు లేదా గొంతులో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది

**కర్కాటక రాశి..** నూతన స్నేహితులు ఏర్పడతారు. నరాలకు సంబంధించిన ఇబ్బందులు ఉంటాయి. ఎక్కువసేపు కూర్చోవాల్సిన పనులకు దూరంగా ఉండటం మంచిది. విద్యార్థులు విజయం సాధిస్తారు.

**సింహ రాశి..** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఈ రోజు చాలా మంచిది. చెడు విషయాలపై అతిగా స్పందించవద్దు. వాతావరణంలో మార్పుల కారణంగా ఆరోగ్యంలో మార్పులొస్తాయి. పాత స్నేహితులను కలుస్తారు. ప్రయాణాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు.

**కన్యా రాశి..** ఈ రాశివారు కొత్త పనులు ప్రారంభించేందుకు ఈ రోజు మంచిరోజు. సైబర్ మోసాల బారిన పడవద్దు. అందర్నీ అతిగా నమ్మి మోసపోయే అవకాశం ఉంది. అనారోగ్య సమస్యలున్నాయి జాగ్రత్త. ఆహార విషయంలో సమయపాలన అవసరం....

**తులా రాశి..** తులా రాశివారు ధనలాభం పొందే అవకాశం ఉంది. మీ ప్రవర్తనా విధానం అందర్నీ ఆకట్టుకునేలా ఉంటుంది. విదేశాల నుంచి ఉద్యోగ ఆఫర్లు పొందుతారు. కెరీర్లో విజయం సాధిస్తారు. కుటుంబ జీవితం సంతోషంగా ఉంటుంది.

**వృశ్చిక రాశి..** న్యాయపరమైన విషయాల్లో మీరు విజయం సాధిస్తారు. వృత్తి, ఉద్యోగాల్లో పరిస్థితులు మీకు అనుకూలంగా ఉంటాయి. వైద్య వృత్తితో సంబంధం ఉన్న వ్యక్తుల ఆదాయం పెరుగుతుంది. సబార్డినేట్ ఉద్యోగులపై నిఘా ఉంచండి.

**ధనుస్సు రాశి..** ఈ రోజు మీరు కొంత అసంతృప్తితో ఉంటారు. కాస్త ఓపికగా వ్యవహరించాలి. ఓపికగా పరిస్థితులను గమనించాలి. నూతన పెట్టుబడులు పెట్టేముందు జాగ్రత్తగా వ్యవహరించాలి.

**మకర రాశి..** ఈ రోజు మీరు అనుకున్న పనులన్నీ పూర్తిచేస్తారు.వైవాహిక జీవితంలో సమస్యలు పరిష్కారం అవుతాయి. అవసరాలకు అనుగుణంగా మాత్రమే ఖర్చు చేయండి. ఆస్తి వివాదాల్లో ఫలితాలు మీకు అనుకూలంగా వస్తాయి. అవివాహిత వ్యక్తుల వివాహానికి సంబంధించిన చర్చలు జరుగుతాయి. వ్యాపార ప్రయోజనాల కోసం ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది.

**కుంభ రాశి..** నిరుద్యోగులు మంచి ఉద్యోగాల్లో స్థిరపడతారు. ఇంటర్వ్యూలో మంచి ఫలితాలు సాధిస్తారు. వ్యాపార ప్రయోజనాల కోసం ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఉద్యోగులకు ఉన్నతాధికారుల నుంచి సపోర్ట్ లభిస్తుంది. కుటుంబ జీవితం సంతోషంగా ఉంటుంది.

**మీన రాశి..** రోజంతా ఉత్సాహంగా ఉంటారు. కొత్త పనులు ప్రారంభించే విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. వివాదాలకు దూరంగా ఉండండి. వ్యాపారంలో ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది.

# కాకినాడలో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్..

● **కౌంటింగ్ వేళ విపత్తులు ఎదుర్కొనేందుకు 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్: జిల్లా ఎస్పీ**

**కాకినాడ,మే 24 (వార్తాప్రభ):** జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికలు -2024 లెక్కింపు ఉన్న నేపథ్యంలో కాకినాడ జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సమక్షంలో ఆర్మ్డ్ రిజర్వ్,క్విక్ రియాక్షన్ టీమ్ (క్యూఆర్టీ),శాంతిభద్రతల పోలీస్ సిబ్బందితో జిల్లా పోలీసు కార్యాలయములోని పరేడ్ గ్రౌండులో సుమారు 100 మంది క్యూఆర్టీ సిబ్బంది తో శుక్రవారం "మాబ్ ఆపరేషన్"మాక్ డ్రిల్ నిర్వహించారు.అనుకోని అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, 144 సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో, ప్రజల శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా ఈ మాక్ డ్రిల్ చేపట్టారు. అక్రమ జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా వార్నింగ్,అది వినకపోతే టియర్ గ్యాస్ ప్రయోగం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ చార్జ్,అగ్నిమాపక సిబ్బంది సహకారంతో వాటర్ కెనాన్ ప్రయోగించుట, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటికి పరిస్థితి అదుపులోకి రాని ఎడల ఫైరింగ్ చేయుట వంటివి ఈ మాక్ డ్రిల్ లో ప్రదర్శించారు. క్యూఆర్టీ టీం లను అన్ని నియోజక వర్గాలలో నియమించి వారికి తగిన శిక్షణ ఇచ్చినట్లు,వారిని అన్ని ముఖ్య కూడళ్ళలో నియమించినట్లు తెలియ చేసారు.ఎలాంటి పరిస్తితులనైన ఎదుర్కోవడానికి గాను







క్యూఆర్టీ టీం లకు తగిన శిక్షణతో తీర్చిదిద్దినట్లు తెలియచేసారు.ప్రతి నియోజక వర్గానికి అవసరాన్ని బట్టి క్యూఆర్టీ లను నియమించినట్లు తెలియచేసారు.జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరి మూకలను అణచి వేసేందుకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రశాంత వాతావరణంలో ప్రజాజీవనం జరిగేలా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ మాక్ డ్రిల్ చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు.రాబోవు ఎన్నికల లెక్కింపు సందర్భంగా, ప్రజలు, ప్రజా ప్రతినిధులు సంయమనము పాటించి, భారత ఎన్నికల సంఘం యొక్క సూచనలు పాటించి శాంతి భద్రతల రక్షణకు ఎన్నికల యంత్రాంగము మరియు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరినారు.ఈ ఎన్నికల లెక్కింపు సందర్భముగా ఎవరైనా అల్లర్లకు, గొడవలకు పాల్పడిన వారిపై కటినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేసారు.మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ లో పాల్గొన్న పోలీస్ సిబ్బందినీ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ డి.సత్యనారాయణ,ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు సేవలు అందించంలోనే సంతృప్తి : మండపాక సుబ్బు




**కాకినాడ,మే 24 (వార్తాప్రభ) :** ఆర్భాటాలు లేకుండా పేదలకు సేవలు అందించడంలోనే సంతృప్తి ఉంటుందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు పేర్కొన్నారు. ప్రత్తిపాడు లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు తెలుగుదేశం, భాజపా జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సత్యప్రభ,పోలవరం లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షుడు తొంటా దుర్గాప్రసాద్ విజయలక్ష్మి దంపతుల తనయుడు కార్తికేయ పుట్టినరోజు వేడుకలు ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండపాక సుబ్బు,అడపా జగదీష్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అడపా జగదీష్ బృందం ఏర్పరిచిన భోజనాలను, అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ ద్వారా 726వ రోజు పేదలకు పంపిణీ చేశారు.అలాగే బాటసారులకు శీతల పానియాలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ వరుపుల రాజా మన ముందు లేకపోయినా వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తున్న సత్యప్రభ,కార్తికేయలకు రాష్ట్ర కమిటీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పలువురు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు విలువలు నేర్పించాలి డాక్టర్ చప్పిడి



**కాకినాడ,మే 24 (వార్తాప్రభ) :** పిల్లలకు విలువలు నేర్పించినప్పుడే మనం ఈ వృద్ధుల ఆశ్రమ బాట పట్టకుండా ఉంటామని ప్రతి ఒక్కరూ కూడా వారి పిల్లలకు విలువలు మర్యాద నేర్పించాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్ పర్సన్ అలై డా.చప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అలయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్స్ కాకినాడ మేము సైతం మీకోసం క్లబ్ ప్రెసిడెంట్ అలై. ఎంవివి.గణేష్ ఆధ్వర్యంలో సూర్య నగర్ డాక్టర్ మీనా వృద్ధాశ్రమం నందు, వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ అలై వనుం.శ్రీనివాసరావు, పాయల్ జైన్ కుమారుడు ఫరాజైన్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమం లో వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. విశిష్ట అతిథిగా ఐసీసీ అలై. డా.చప్పిడి వెంకటేశ్వర రావు,డి.సి.ఎస్ అలై కిరణ్ ఆర్.సి అలై.ఎమ్.డి సుభద్ర మేము సైతం మీ కోసం క్లబ్ అధ్యక్షుడు ఎమ్.వి.వి.గణేష్ సెక్రటరీ వీరేంద్ర ట్రెజరీ రమ్య స్పాన్సర్ వెరైటీ టెక్స్ టైల్స్ టీమ్ సభ్యులు తేజ,సాగర్,అలయన్స్ క్లబ్ సభ్యులు కరీం, ప్రసన్న ,శ్రీను,బి.శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

## కౌంటింగ్ కు సిద్ధం కావాలి.. బీజేపీ నాయకులకు పురంధేశ్వరి పిలుపు



**విజయవాడ,మే 24 (వార్తాప్రభ) :** కౌంటింగ్ కు సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ ఆధ్వర్యంలో ఈ రోజు(శుక్రవారం) వెబక్స్ వీడియో మాధ్యమం ద్వారా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ.. ఎన్నికల అనంతరం కూటమికి అవకాశం ఉందని పలు విశ్లేషణలు తేటతెల్లం చేస్తున్నాయన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. కౌంటింగ్ ఏజెంట్లు తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు 500 ఓట్లకు ఒక్కో టేబుల్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో కష్టించి పని చేసిన కార్యకర్తలు ఇళ్ళకు వెళ్లి కృతజ్ఞతలు తెలపాలని వెల్లడించారు. ఎన్నికల సమయంలో కూటమిలో ఉన్న సమన్వయం కౌంటింగ్ ప్రక్రియలో కూడా ఉండేలా పనిచేయాలన్నారు.

## కుప్పంలో చంద్రబాబు మెజార్టీ ఎంత? జోరుగా సాగుతున్న బెట్టింగ్



**కుప్పం,మే 24 (వార్తాప్రభ) :** కుప్పంలో ఓటమెరుగని రాజుల నారా చంద్రబాబు నాయుడు ఇప్పటివరకు 7 సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ బావుటా ఎగురవేశారు. 8వ సారి కుప్పం నుంచే బరిలో ఉన్నారు. ఈ సర్వత్రా ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా కుప్పంలో రికార్డు స్థాయి పోలింగ్ నమోదు అయింది. ఒక్కసారిగా ఓటింగ్ పెరగటంతో ఎవరికి ప్లస్.. మరెవ్వరికీ మైనస్ అనే లెక్కలు వేసుకుంటున్నారు నాయకులు. ఇక పెరిగిన ఓటింగ్ పై ఇరు పార్టీలు మేమే గెలుస్తామన్న ధీమా వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ రణ క్షేత్రంలో ఎవరిది గెలుపు%ా%ఎవరిది ఓటమి అని ఈజీగా చెప్పే మాట కాదు. అయితే టీడీపీ పెట్టుకున్న లక్ష ఓట్ల మెజార్టీ టార్గెట్?గా టిడిపి., చంద్రబాబు ఓటమే లక్ష్యంగా వైసీపీ పనిచేసాయి. కుప్పం మాత్రమే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఈ అంశంపై అనేక చర్చలు సాగుతున్నాయి. ఏపీ ఎన్నికల్లో ఏ పార్టీ మెజారిటీ సాధిస్తున్న ఉత్కంఠతో పాటుగా కుప్పంలో చంద్రబాబు, భారత్ ల మధ్య నెలకొన్న పోటీపై సర్వత్రా చర్చ సాగుతుంది. కుప్పం నుంచి చంద్రబాబు పోటీలో 8సారీ దిగటంతో వైసీపీ టార్గెట్ కుప్పంగా పెట్టుకుంది. వైసీపీ అధినేత జగన్ నుంచి జిల్లాలో పెద్దాయనగా పేరున్న పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి వరకు కుప్పంపై అధికంగా ఫోకస్ పెట్టారు. 1989 నుంచి వరుస విజయాలు అందుకుంటున్న చంద్రబాబు ఇప్పటిదాకా 7 సార్లు అసెంబ్లీకి వెళ్ళారు. ఇక పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు టీడీపీకి ఇక్కడ ఓటమి అంటేనే ఎరుగని నియోజకవర్గం సైతం కుప్పమే. ఎనిమిదో సారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు చంద్రబాబు. ఈ నేపథ్యంలోనే గెలుపు కోసం పార్టీ క్యాడర్? కూడా అలుపెరగకుండా పనిచేసింది. కుప్పంలో గెలవడమే కాదు లక్ష ఓట్ల మెజార్టీ టిడిపి టార్గెట్ అంటూ ఈ ఎన్నికల్లో పనిచేసింది. మరోవైపు చంద్రబాబు ఓటమే లక్ష్యంగా వైసీపీ పోల్ మేనేజ్మెంట్ కూడా చేసింది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో 2,25,775 మందికి ఓటర్లు ఉండగా 89.88 శాతం మంది అంటే 2,02,920 మంది ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు మెజారిటీ లక్ష్య వచ్చేలా నాలుగు మండలాల నేతలు తీవ్ర స్థాయిలో శ్రమించారు. వైసీపీ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో అంతకన్నా బాధ్యతగా టీడీపీ ఈ ఎన్నికల సమరంలో ధీటుగా సమాధానం ఇచ్చేలా సిద్ధం అయింది. గతానికి భిన్నంగా ఓటర్లను ప్రభావితం చేసేందుకు ప్రలోభాలకు గురి చేసేందుకు ప్రయత్నించింది.

# రాయలసీమ సమాజం జాగ్రుతం అవ్వాలి

● **రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి**



**కర్నూలు,మే 24 (వార్తాప్రభ) :** విద్యుత్ నియంత్రణ కమీషన్ ( ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ కార్యాలయ ప్రారంభోత్సవం కర్నూలులో చేపట్టడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నంద్యాల సమితి కార్యాలయంలో శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. పాలన వికేంద్రీకరణలో భాగంగా ఈ కార్యాలయాన్ని కర్నూలు లోనే ఏర్పాటు చేయాలని సమితి డిమాండ్ చేసిన విషయాన్ని దశరథరామిరెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంత హడావిడిగా విద్యుత్ నియంత్రణ కార్యాలయ ప్రారంభోత్సవం చేపట్టడం ఎందుకని కోస్తాంధ్ర నాయకులు ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని బొజ్జా పేర్కొన్నారు. “ఇంత హడావిడి ఎందుకు” అనే ప్రశ్న లేవనెత్తడం, విద్యుత్ నియంత్రణ కార్యాలయాన్ని కూడా విజయవాడకు తరలించాలన్న వారి దుర్బుద్ధికి నిదర్శనమని ఆయన స్పందించారు. 10 సంవత్సరాల పాటు రాజధాని హైదరాబాదులోనే కొనసాగించే అవకాశం ఉన్న రాజధాని విజయవాడ కేంద్రంగా తరలించినప్పుడు కోస్తాంధ్ర నాయకులు “ఇంత హడావిడిగా” తరలింపు ఎందుకని ప్రశ్నించలేదని ఆయన విమర్శించారు. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాజధాని లేదా హైకోర్టు కర్నూలులో ఏర్పాటు చేయాల్సి ఉంటే రాజధాని తరలించిన పాలకులు ఎలాంటి మౌలిక వసతులు లేకపోయినా హైకోర్టును విజయవాడలో తరలించిన సందర్భంలో ఈ కోస్తాంధ్ర నాయకుల గొంతులు ఎందుకు మూగపోయాయని ఆయన ప్రశ్నించారు. పాలన వికేంద్రీకరణలో భాగంగా నూతనంగా ఏర్పడే ప్రభుత్వం హైకోర్టును, కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటుకు విధానపరమైన నిర్ణయాలు అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కర్నూలును సీడ్ హబ్ గా అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, విత్తన దృవీకరణ సంస్థ ప్రధాన కార్యాలయాలను కర్నూలులో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలకు మద్దతు తెలిపిన రాయలసీమ సమాజం, ఇక రాజకీయాలకు అతీతంగా రాయలసీమ అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై జాగృతం కావాలని ఆయన కోరారు. రాయలసీమ అభివృద్ధి అంశాలపై నిశితమైన దృష్టిని సారించాలని, ఆ దిశగా పాలకులపై ఒత్తిడి పెంచే కార్యక్రమాలు చేపట్టాలని రాయలసీమ ప్రజలకు బొజ్జా విజ్ఞప్తి చేశారు

# బీసీల కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్**



**హైదరాబాద్,మే 24 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక నేత భేరి రాంచందర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం పత్రికా విలేకరుల సమావేశం బీసీ ఐక్యవేదిక శేరిలింగంపల్లి ఆఫీసులో జరిగింది. బీసీ ఐక్యవేదిక ఎజెండా లుగా.బీసీ కులాల జనగణన కులాల వారీగా జరిపించాలని వెంటనే బీసీ కులాల జనాభా డిక్లరేషన్ చేయాలని కోరడం,- ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర లోకల్ బాడీ ఎన్నికలు గ్రామ వార్డు సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పిటిసి మరియు ఎంపీపీ జిల్లా పరిషత్ చైర్మన్ మున్సిపల్ వార్డు మెంబర్లు మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్స్ అన్నింటి లో 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి కోరడం తో పాటు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయమే ఏకైక ఎజెండాగా, అధికారమే అంతిమ లక్ష్యంగా తమ పోరాటం కొనసాగుతుందని ఐక్యవేదిక ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందన్నారు. విద్య వైద్యం తో పాటు అన్ని విధాల బీసీలకు సమన్యాయం జరగాలని ప్రభుత్వానికి మెమూరండం సమర్పించడము తో పాటు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనాభా బీసీల జనగణన పూర్తి అయ్యేవరకు సర్పంచ్ గాని లోకల్ బాడీస్ ఎన్నికలు జరగనివ్వమని ఈ పత్రికా విలేకరుల ద్వారా ప్రభుత్వానికి మరియు ఎలక్షన్ కమిషన్ కు మెమొ సమర్పించడం జరుగుతుందన్నారు.- సామాజిక న్యాయమే ఏకైక ఎజెండా అని, మేమెంతో మాకు అంత 50% రిజర్వేషన్స్ స్థానిక సంస్థ ఎన్నికలలో అన్నింటిలో మాకు కేటాయించాలని తమ ఎజెండా గా వారు పేరుకొన్నారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ హాజరై పత్రికా విలేకరుల ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. లోకల్ బాడీ ఎలక్షన్స్ రాష్ట్ర పరిధిలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీ జెడ్పీటీసీ మున్సిపల్ కార్పొరేషన్ ఏ ఎలక్షన్ లో అయినా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బేరి రామచందర్ యాదవ్ ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్ కు కోరారు. అంతవరకు ఎలక్షన్లు మేము జరగనివ్వం చందానగర్ లో మొదట మేము ధర్నా చేసిన తర్వాత ఇందిరాపార్క్ లో కూడా ధర్నా చౌక్ వద్ద ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో మేము ధర్నా చేయటానికి సిద్ధంగా ఉన్నాము అని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా ఐక్యవేదిక సమావేశంలో తీర్మానం చేయడం, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషన్ కు తెలియజేయడం జరుగుతుందన్నారు. విద్య వైద్యం మరియు తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్న సంక్షేమ ఫలాల్లో కూడా 50% బీసీలకు అందాలని రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో కూడా ధర్నా నిర్వహించి ప్రధానమంత్రికి, రాష్ట్రపతికి మెమోరాండం సమర్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. చట్టసభల్లోను 50 శాతం బీసీలకు రిజర్వ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని,. బీసీల్లో పేదలు ఆకలితో ఆల్మోస్ట్ పల్లె ప్రాంతాల్లో ఘోరమైన బతుకు తో బ్రతుకుచున్నారన్నారు. స్వర్ణకార కార్మికులు, సన్న కారురైతులు గ్రామాల్లో 60 శాతానికి పైగా బీసీలే మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఏకమై అధికారం కైవసం చేసుకుంటామని ఈ పోరాటంలో బీసీలందరూ ఐకమత్యంతో పోరాటానికి సిద్ధంగా ఉండాలని రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. పత్రికా విలేకరుల సమావేశంలో శేరీ లింగంపల్లి అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ బీసీలకు 50 శాతం రిజర్వేషన్ వచ్చేవరకు ఏకధాటిగా పోరాడుదాం అని చెప్పారు. ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ పోరాటంలో బేరి రామచందర్ యాదవ్ కి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. యువజన విభాగం అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్ మాట్లాడుతూ పోరాటమే ఏకైక మార్గం అని కార్యక్రమాన్ని రూపొందించాలని, అడుక్కుంటే అధికారం మనకు ఎవ్వరు ఇవ్వరని పేర్కొన్నారు. యూనివర్సిటీ బీసీ అధ్యక్షులు నరసింహ మరియు లింగంపల్లి అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్ గొల్ల కురుమల అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ మరియు స్టూడెంట్స్ చైర్మన్ శ్రీరామ్ తమ ప్రసంగంలో అందరు కూడా పోరాటంలో తమ మద్దతు తెలియజేస్తూ ఆర్ కృష్ణయ్య, బేరి రామచంద్ర యాదవ్ కు అండగా ఉంటామని తెలపడం జరిగింది. ఇకముందు అధికారమే లక్ష్యంగా పోరాటం సాగిస్తూ బీసీలను ఏకం చేస్తూ మన ఓటు, మనకు అధికార సాధనే అంతిమ లక్ష్యమన్నారు. అధికారముతో మన సమస్యలన్నీ తీరుతాయని భావిస్తూ సామాజిక న్యాయమే పరమ విధిగా ముందుకు వెళ్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తూ గ్రామాల నుంచి మండలం, జిల్లా వరకు ధర్నాలు ఎమ్మార్వో కలెక్టర్లకు మెమొ సమర్పించడం ఆగస్టు ఫస్ట్ నుంచి చేస్తామన్నారు. దానికోసం కార్యచరణ కమిటీ ఒకటి ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.మీ అభిప్రాయాలను, మీయొక్క సలహాలను ఆ కమిటీకి సూచిస్తూ నిర్వహించాలని కార్యచరణ 11మంది సభ్యులతో యాక్షన్ ప్లాన్ మరియు కార్యచరణ ప్రణాళిక బద్ధంగా చట్టబద్ధంగా ఉద్యమం ముందుకు సాగాలని ఆర్కే సాయన్న పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బేరి రామచందర్ యాదవ్ ముఖ్య అతిథిగా, ఆర్కే సాయన్న బీసీ ఫెడరేషన్ అధ్యక్షులుగా, శేరిలింగంపల్లి అధ్యక్షులు రమేష్, అడ్వకేట్ మధు యాదవ్, వనపర్తి జిల్లా గొర్ల కాపరి అధ్యక్షులు కుమార్ యాదవ్, యువజన సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ యాదవ్, లింగంపల్లి యాదవ్ సంఘం ఉపాధ్యక్షులు, జేఏసీ స్టూడెంట్స్ చైర్మన్, లింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ పెద్దలందరూ పాల్గొని మద్దతు తెలిపారు. బీసీ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి ఆఖరుగా బి కృష్ణ మాట్లాడుతూ కార్యచరణ ప్రణాళిక చైర్మన్ ఆర్కే సాయన్న, వైస్ చైర్మన్ బి కృష్ణ 9 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇకముందు ఏ పోరాట ఉద్యమం కూడా చర్చించి లోపాలను సవరిస్తూ ఆర్ కృష్ణయ్య కి భేరి రామచందర్ యాదవ్ లకు గ్రామస్థాయి నుండి రాజధాని పట్టణం హైదరాబాద్ వరకు పోరాటమే ఉంటుందని బీసీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఐకమత్యంతో ముందుకు వెళ్దాం అని పిలుపునిచ్చారు. వందన సమర్పణ తో పత్రికా విలేకరుల సమావేశం విజయవంతం చేయడం జరిగింది.

# భక్తులకు గుడ్ న్యూస్.. స్వామి వారి సేవలు ఇకపై ఆన్‌లైన్‌లో

**యాదాద్రి,,మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యాదాద్రి భక్తులకు శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఉన్నతాధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. స్వామి వారి దర్శనంతోపాటు ఆర్జిత సేవలు ఇకపై ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చని భక్తులకు తెలిపారు. స్వామి వారిని దర్శించుకొనేందుకు నిత్యం లక్షలాది మంది భక్తులు యాదాద్రికి తరలి వస్తున్నారని... ఈ నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు దేవస్థానం ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఆ క్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం తీసుకు వచ్చిన సౌకర్యాలన్నీ యాదాద్రిలో తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అందులోభాగంగానే ఆన్‌లైన్ సేవలు తీసుకు వచ్చామని వివరించారు. ఆన్‌లైన్‌లో yadadritemple.telangana.gov.in. వెబ్‌సైట్‌లోకి వెళ్లి.. టికెట్లు బుక్ చేసుకోవచ్చని భక్తులకు సూచించారు. ఇక ఇదే వెబ్‌సైట్ నుంచి ఈ హుండీకి విరాళాలు ఇవ్వ వచ్చునని భక్తులకు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా గంట ముందు స్వామి వారి దర్శనం, పూజ కైంకర్యాలకు బుక్ చేసుకో వచ్చని యాదాద్రి దేవస్థానం ఉన్నతాధికారులు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత మహిమాన్విత పుణ్య క్షేత్రాలు చాలానే ఉన్నాయి. వాటిలో యాదాద్రి ఒకటి. యాదగిరిగుట్టలో కొలువు తీరిన శ్రీలక్ష్మీనరసింహస్వామి.. భక్తుల కోరిన కోరికలు తీరుస్తాడని ప్రజలు బలంగా నమ్ముతారు. మరోవైపు ఆ ఆలయాన్ని పునర్నిర్మాణం చేశారు. ఆ క్రమంలో యాదగిరిగట్టు కాస్తా యాదాద్రిగా మారింది. తిరుమల తరహాలోనే యాదాద్రిలో ఆలయ నిర్మాణం చేపట్టారు. దీంతో మాఢ వీధులు, స్వామి వారి పూజా కైంకర్యాలు, ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు, ప్రసాదాలతో యాదాద్రి.. తెలంగాణ తిరుమలగా రూపుదిద్దుకొంది. ఇంకోవైపు వీఐపీ, వీవీఐపీలు, సిఫార్సులపై వచ్చే భక్తులకు రూ.300 టికెట్ ద్వారా బ్రేక్ దర్శనం కల్పిస్తున్నారు. రూ. 150 చెల్లించి శీఘ్ర దర్శనం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉంది. కానీ అన్ని సేవలను ఇకపై ఆన్‌లైన్ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు యాదాద్రి దేవస్థానం ఉన్నతాధికారులు తెలిపారు.

# మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కు ఘన స్వాగతం



**హైదరాబాద్ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మధ్య ప్రదేశ్ ముఖ్య మంత్రి మోహన్ యాదవ్ హైదరాబాద్ కు విచ్చేసిన సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్,యాదవ సంఘం ప్రతినిధుల బృందం బేగంపేట్ ఎయిర్ పోర్ట్ లో ముఖ్య మంత్రి కి ఘన



స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో "యాదవ భవన్" చైర్మెన్ చిట్టబోయిన నందకిశోర్ యాదవ్, బిజెపి నగర నాయకులు పుశ్కెల పాండు యాదవ్, కన్నె ఉమా రమేశ్ యాదవ్, యాదవ నాయకులు చిట్టబోయిన వినోద్ యాదవ్, సలంద్రి శ్రీనివాస్ యాదవ్, సాయి యాదవ్ తదితర యాదవ సంఘ నాయకులు ఘన స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# రోడ్లపై వాహనాలు నిలిపితే చర్యలు - ఏసిపి రవికుమార్....



**బెల్లంపల్లి మే 24 (వార్తా ప్రభ)**బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆదేశాల మేరకు ,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్, శుక్రవారం షాపుల యాజమాన్యం కు పలు సూచనలు చేసారు. తాండూర్ మండలం ఐబీ లోని ఏరియా లోని షాపుల వల్ల ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, తద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రోడ్లపై వాహనాలు నిలుపవద్దని సూచించారు, షాపుల ముందు రోడ్లపై వాహనాలను నిలిపితే షాపుల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు

# అశోక్ కు బీఎస్పీ మద్దతు

- అశోక్ ను గెలిపిద్దాం- నిరుద్యోగ హక్కులను సాధించుకుందాం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: ఈనెల 27వ తేదీన జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక ఆన్ లైన్ అకాడమీ మరియు అశోక్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు లక్షలాదిమంది నిరుద్యోగ విద్యార్థుల సమస్యల పరిష్కారానికై పాలకవర్గాన్ని ప్రశ్నించే గొంతుక అశోక్ కు బహుజన్ సమాజ్ పార్టీ పూర్తిగా మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ తెలిపారు శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో కామేష్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అశోక అకాడమీ ద్వారా ప్రతి ఒక్క గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులకు కేవలం ఒక్క రూపాయికే విద్యను అందించారని 2 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా తెలంగాణ చరిత్రను బోధించిన వ్యక్తి అని గత రెండున్నర సంవత్సరాలుగా నిరుద్యోగ యువతకు ఏ విధమైన సమస్యలు ఉత్పన్నమైన వెంటనే ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నారని అదేవిధంగా గ్రూప్ టు పరీక్షలు రద్దు చేయాలని దీక్షలు చేపట్టగా గత ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి చర్లపల్లి జైలుకు తరలించారని అటువంటి వ్యక్తిని గెలిపించుకొని నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు జీవో నెంబర్ 46 తొలగింపునకు ఆమరణ నిరాహార దీక్ష చేసిన వ్యక్తి అశోక్ అని జీవో నెంబర్ 317 రద్దు చేయాలని నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రులందరూ ఓటింగ్ లో పాల్గొని నిజాయితీగల అశోక్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రాష్ట్ర,జిల్లా,అసెంబ్లీ,గ్రామ,బూత్ స్థాయి నాయకులు అందరూ కూడా ప్రతి ఓటరును కలిసి అశోక్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సుఖేష్,మహమ్మద్ గౌస్,రవిచంద్ర,బోయ వెంకట్,గుగులోత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పరమైన బల్క్ ఎస్ ఎం ఎస్ ల పై నిషేధం ఉంటుంది

## జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి, ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని,రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని ,ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రియాంక అల తెలిపారుఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దని అన్నారు

# పేదల నేత మహేష్ కుమార్ గౌడ్

- పేదల పక్షాన పోరాటం చేసిన యోధుడు
- పేదలను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- అన్ని వర్గాలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీయే
- కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి.



**కూకట్ పల్లి,మే24 (వార్తా ప్రభ)**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి బొకే అందజేసి మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని పేదల పెన్నిధి అయిన మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ లో కీలక పదవి లో ఉండి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో కి తీసుకువచ్చిన ముఖ్యుల్లో మహేష్ కుమార్ గౌడ్ ఒకటే అని చెప్పక తప్పదు అన్నారు. పేదల పక్షాన నిలిచి ఉండే పార్టీ కాంగ్రెస్ అయితే దేశంలో దారిద్య నిర్మూలనకు కృషి చేసిన రాజకీయ పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే మహేష్ కుమార్ గౌడ్ నిండు నూరేళ్లు కలకాలం వర్ధిల్లాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ బాకీ గారు ప్రభాకర్ రెడ్డి నగర్ అధ్యక్షులు ,సంజీవరావు కాంగ్రెస్ నాయకులు ,రేష్మ బి బ్లాక్ అధ్యక్షరాలు, పొన్నం రజిత కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్, అరవింద ,నితీష్ కుమార్ గౌడ్ ,అక్బర్ భాయ్, అల్లావుద్దీన్ ,టిల్లు, మధు మొయిస్ , డా. విజయ భవాని, మధు, కలాం, దుర్గా ప్రసాద్, మహేష్, నిశ్చల్, శ్రీకాంత్, సుదర్శన్, నమ్రత, ప్రసన్న, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నల్లమల్ల గిరి ప్రసాద్ వర్ధంతి

## రజబ్ అలీ భవన్లో నివాళులు అర్పించిన సిపిఐ మండల నాయకత్వం

**భద్రాద్రి కొత్తగూడెం మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత కమ్యూనిస్టు పార్టీ దిగ్గజనేత, అమరజీవి కామ్రేడ్ నల్లమల గిరి ప్రసాద్ 27వ వర్ధంతి కార్యక్రమాన్ని సుజాతనగర్ మండల లోని రజబ్ అలీ భవన్ లో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు, గిరి ప్రసాద్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారుఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి భూక్య దసురు మాట్లాడుతూ, గిరి ప్రసాద్ నిబద్ధత గల నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని పేదలకు భూ పంపిణీ చేశారని ,ఎమ్మెల్యేగా రాజ్యసభ సభ్యునిగా ప్రజలకు ఎంతో అభివృద్ధి సేవ చేశారని అన్నారు ,ఈ కార్యక్రమంలో మండల సంయుక్త కార్యదర్శి కోమారి హనుమంతరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యుల జక్కుల రాములు ,మండల సహాయ కార్యదర్శి వేల్పుల భాస్కర్, ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ ,ఎంపిటిసి మూడు గణేష్, మాజీ ఎంపీటీసీలు భూక్య తేజ ముక్కెర మురళి ,మండే నాగేశ్వరరావు, విద్య కమిటీ చైర్మన్ కోమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ హనుమాన్. అభిషేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,మే 24 (వార్తాప్రభ)**:కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ దీక్షా సంధర్భంగా జరిగిన శ్రీ హనుమాన్ అభిషేకం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి, ప్రసాద్, రజినీకాంత్,రమేష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు సమర్పించిన పాలు తాగుతున్న పోచమ్మ తల్లి.

## పెద్ద ఎత్తున క్యూ కట్టిన భక్తులు




**శేరిలింగంపల్లి,మే 24 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనాగూడాలో పోచమ్మతల్లి దేవత భక్తులు సమర్పించిన పాలు తాగుతున్న అరుదైన, అద్భుతమైన ఘట్టం చోటుచేసుకుంది. మదీనాగూడా గ్రామంలోని శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం ఉంది. స్వయంభువుగా వెలసిన పోచమ్మతల్లి అమ్మవారికి ఇక్కడి స్థానికులు నిత్యపూజలు చేస్తారు. అయితే గత మూడు రోజులుగా అమ్మవారు భక్తులు సమర్పించిన పాలు తాగుతున్నట్లు ఆలయ పూజారి నవీన్ కుమార్ తెలిపారు. ఇదే విషయం ఆలయ కమిటీ వారికి తెలుపగా శుక్రవారం ఉదయం వారు స్వయంగా అమ్మవారికి చెంచాతో పాలు పట్టించారు. అమ్మవారు పాలను స్వీకరించినట్లు గుర్తించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు పోచమ్మ తల్లి దేవాలయానికి బారులు తీరారు. ఉదయం నుండి అమ్మవారికి భక్తులు పాలు సమర్పిస్తూనే ఉన్నారు. ఈ అద్భుత ఘట్టాన్ని చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తూ పూజలు చేస్తున్నారు.

# 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ కి ముఖ్యమంత్రి కి ఆహ్వానం

## ఆహ్వానించిన తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు,డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి, మే 24 (వార్తా ప్రభ)**:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కలిసి హైదరాబాద్ హయత్‌నగర్‌లోని వర్ద్ అండ్ డీడ్ ఎడ్యుకేషనల్ అకాడమీలో జూన్ 6 నుంచి 8 వరకు జరిగే 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ కి ఆహ్వాన పత్రం అందచేసి, భారతదేశంలోని 25 రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొనే ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ను రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేసారు.



# ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ

## అభ్యర్థులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున


**విశాఖపట్టణం :మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రశాంతతకు మారుపేరైన విశాఖపట్టణం జిల్లాలో సార్వత్రిక ఎన్నికల - 2024 పోలింగ్ ప్రక్రియ సజావుగా శాంతియుత వాతావరణంలో జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. దీనికి అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తిస్థాయిలో సహకరించారని గుర్తు చేశారు. ఇదేవిధమైన సహకారాన్ని కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణలో కూడా అందించాలని అభ్యర్థులను జిల్లా కలెక్టర్ కోరారు. అందరి సహకారంతో జూన్ 04వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు యంత్రాంగం తరపున పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత, కౌంటింగ్ ప్రక్రియ తదితర అంశాలపై చర్చించే నిమిత్తం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పోటీ చేసిన అభ్యర్థులతో శుక్రవారం ఉదయం ఈ మేరకు స్తానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై మాట్లాడారు.

### పోస్టల్ బ్యాలెట్లతో కలిపి జిల్లాలో 71.2 శాతం, పార్లమెంటులో 72.3 శాతం పోలింగ్

విశాఖపట్టణం జిల్లా ఓటర్లు గతం కంటే ఈ సారి మరింత ఉత్సాహం కనబరిచారని, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 20,12,373 మంది ఓటర్లు ఉండగా 14,09,316(70.03 శాతం) మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని, మరొక 23,981 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 71.2 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 19,27,303 మంది ఓటర్లు ఉండగా 13,70,484(71.11) మంది ఓటు వేశారని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 22,454 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో మొత్తం 72.3 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు.

### 31వ తేదీ లోగా కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు అందించాలి

జూన్ 04వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియలో రాజకీయ పార్టీల



నుంచి భాగస్వామ్యం కానున్న కౌంటింగ్ ఏజెంట్ల వివరాలను ఈ నెల 31వ తేదీ లోగా నిర్ణీత నమూనాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. 18 సంవత్సరాలు దాటిన వారిని మాత్రమే రిఫర్ చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ సంస్థలు, కార్పొరేషన్లు, ఇతర మార్గాల ద్వారా ఆదాయం పొందుతున్న వారు ఏజెంట్లుగా ఉండేందుకు వీలుకాదని, ఆ మేరకు ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ వివరాలు సమర్పించాలని అభ్యర్థులకు సూచించారు. అధికారికంగా గుర్తింపు పొంది, ఐటీ కార్డులు పొందిన ఏజెంట్లు లెక్కింపు ప్రారంభం కావడానికి గంటన్నర ముందే కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు.

### జూన్ 02న స్ట్రాంగ్ రూమ్లకు సర్వీస్ పోస్టల్ బ్యాలెట్లు తరలింపు

ఉద్యోగులు, ఇతరులు వినియోగించుకున్న పోస్టల్ బ్యాలెట్లను ఇప్పటికే గుర్తించిన స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచామని, సర్వీసు ఓటర్ల నుంచి పోస్టల్ ద్వారా వస్తున్న ఓట్లను ఆయా ఆర్వోల పరిధిలో భద్రపరుస్తున్నామని, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జూన్ 02వ తేదీన అభ్యర్థుల సమక్షంలో మెయిన్ స్ట్రాంగ్ రూమ్లకు వాటిని తరలిస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరిస్తూ జరుగుతుందని అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### ఉదయం 8.00 నుంచి కౌంటింగ్ కేంద్రాల్లో లెక్కింపు


ఏఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఈ.ఈ.ఈ. బ్లాక్ సెమినార్ హాలులో, తొలి అంతస్తు రూమ్ నెం.4లో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ఏభీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియ న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్సులో గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెం.5లో, అక్కడ పోలైన పార్లమెంటు ఓట్ల లెక్కింపు అదే బిల్డింగ్ రూమ్ నెం.7లో జరుగుతుందన్నారు. ఏతూర్పు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియ న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్సులోని మొదటి అంతస్తు రూమ్ నెం.9లో, పార్లమెంటు ఓట్ల లెక్కింపు రూమ్ నెం.10లో జరుగుతుందని పేర్కొన్నారు. ఏదక్షిణ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కంప్యూటర్ సైన్స్ బ్లాక్ లోని ఈ-క్లాస్ రూమ్‌లో, పార్లమెంటు ఓట్ల లెక్కింపు ప్రక్రియ అదే బ్లాక్ లోని కంప్యూటర్ ఆర్గనైజేషన్ అండ్ ఆర్కిటెక్చరల్ ఎంబైడెడ్ సిస్టం ఐ.ఓ.టి. ల్యాబ్లోని మొదటి అంతస్తు రూమ్ నెం.ఎఫ్.ఎఫ్.-2లో జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఏగాజువాక నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కెమికల్ ఇంజనీరింగ్ బ్లాక్ లోని గ్రౌండ్ ఫ్లోర్ మొదటి అంతస్తులోని డ్రాయింగ్ హాలులో, పార్లమెంటు ఓట్ల లెక్కింపు మొదటి అంతస్తులోని సెమినార్ హాలులో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ఏఎస్. కోట నియోజకవర్గ పరిధిలో విశాఖ పార్లమెంటుకు పోలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ విజయనగరం జిల్లాలోని లెండి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఎన్నికల విభాగం అధికారులు, అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అసెంబ్లీకి ఈసారి నమస్కారం పెట్టేది ఎవరు ?

సభకు నమస్కారం అంటూ బయటకు వెళ్ళిపోవడం రాజకీయంగా ఒక ట్రెండ్ గా మారింది. అదే గెలుపు గుర్రంగానూ మారుతోంది. అప్పుడెప్పుడో తమిళనాడులో జయలలిత తనను నిండు సభలో నాటి సీఎం కరుణానిధి అవమానించారు అని బాధపడి ఒక కఠిన నిర్ణయం తీసుకున్నారు. దాని ప్రకారం సీఎం గానే సభకు వస్తాను అని ఆమె భీషణ ప్రతిజ్ఞ చేశారు. అలాగే ఆమె గెలిచి వచ్చారు.అప్పటికి ఉమ్మడి ఏపీలో విపక్షంలో ఉన్న అన్న ఎన్టీఆర్ కూడా సరిగ్గా 1994 ఎన్నికలకు ముందు సభకు నమస్కారం అనేశారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తనను అవమానిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. అందుకే తాను సీఎం గానే అసెంబ్లీకి తిరిగి వస్తాను అని సంచలన ప్రకటన చేశారు. ఆ విధంగానే ఎన్టీఆర్ 1994 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి సభకు హుందాగా రాజసంతో వచ్చారు.ఇక సీన్ కట్ చేస్తే 2014లో విభజిత ఆంధ్ర ప్రదేశ్ కి తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉంటే తొలి ప్రతిపక్ష నేతగా జగన్ వ్యవహరించారు. ఆయన కూడా మొదట్లో అసెంబ్లీకి వెళ్లారు. కానీ ఆ తరువాత సభలో తమను అవమానిస్తున్నారు అని అందుకే తాను ఈ సభ కంటే జనసభలోనే ఉంటాను అని సీఎం గానే అసెంబ్లీకి తిరిగి వస్తాను అని చెప్పి నమస్కారం పెట్టేశారు.అలా 2017 నుంచి రెండేళ్ళ పాటు ఆయన పాదయాత్ర చేసి ఆ మీదట అధికారం అందుకున్నారు. ఇక 2019లో జగన్ సీఎం చంద్రబాబు విపక్ష నేత. చంద్రబాబు టీడీపీకి 23 సీట్లే వచ్చాయి. అందులో నలుగురు ఇటు నుంచి అటు వెళ్లారు దాంతో చిక్కిన సభ్యులతో సభలో మాట్లాడేందుకు దక్కని అవకాశాలాతో బాబు సభలో మధన పడ్డారు. అయితే తన కుటుంబాన్ని అధికార పార్టీ వారు కించపరచేలా మాట్లాడారు అంటూ బాబు ఆవేశంతో కూడిన ఆవేదనతో 2022లో సభకు నమస్కారం అనేశారు.మళ్లీ ఈ కౌరవ సభను అంతం చేసి ప్రజా మద్దతుతో గెలిచి అసెంబ్లీలో ముఖ్యమంత్రిగానే అడుగుపెడతాను అని బాబు శపథం చేశారు. ఇక ఇపుడు చూస్తే కీలక ఘట్టం లోకి అంతా వచ్చింది. కౌంటింగ్ కి సరిగ్గా పది రోజులు మాత్రమే సమయం ఉంది. రాజు ఎవరో మంత్రి ఎవరో తేలే సమయం ఇది.జూన్ 4న కౌంటింగ్ లో ఏపీకి కాబోయే సీఎం ఎవరో తేలిపోతుంది. వైసీపీ అధికారంలోకి వస్తుందా లేక టీడీపీ కూటమి పవర్ లోకి వస్తుందా అన్నది ప్రజా తీర్పు వెలువడుతుంది. ప్రజా తీర్పుని అనుసరించి ఎవరు ముఖ్యమంత్రి అవుతారు అన్నది నిర్ధారణ అవుతుంది. ఒక వేళ వైసీపీ గెలిస్తే బాబు తన శపథం ప్రకారం సభకు రారా అన్న చర్చ కూడా సాగుతోంది.ఎందుకంటే బాబుకు దాదాపుగా ఇవి చివరి ఎన్నికలు. ఆయన అన్ని శక్తియుక్తులు పెట్టి పోరాడారు. దాంతో ఆయనకు విజయం మీద ధీమా పెరిగింది. కానీ అనుకోని ఉపద్రవం జరిగి ఫలితం తేడా కొడితే బాబు సభకు వచ్చే అవకాశాలు తక్కువగానే ఉంటాయని అంటున్నారు. ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతూనే కుమారుడు లోకేష్ కి సభా బాధ్యతలు అప్పగించి ఆయననే విపక్ష నేతను చేస్తారు అని అంటున్నారు.ఇక అధికారంలోకి వస్తే ఆ దర్జాయే వేరు. చంద్రబాబు సీఎం గా ఉంటారు. అపుడు విపక్ష నేత పాత్రలోకి తిరిగి జగన్ రావాల్సి ఉంటుంది. ఇక అధికార పక్షంలో చంద్రబాబు పవన్ నారా లోకేష్ రఘురామ వంటి వారు చాలా మంది ఉంటారు. వైసీపీకి 67 ఎమ్మెల్యే సీట్లు 2014లో వస్తేనే సభలో మాట్లాడేందుకు చాన్స్ దక్కలేదు.ఈసారి ఇంతకి ఇంతా బదులు తీర్చుకుంటామని ఇప్పటికే టీడీపీ అంటోంది. దాంతో ఈ సభను ఎదుర్కోవడం వైసీపీ అధినేతకూ కష్టం కావచ్చు.అందువల్ల ఆయన కూడా కేసీఆర్ తరహాలో సభకు రాకుండా పార్టీ ఉప నాయకులకు బాధ్యతలు అప్పగించి జనంలోనే తేల్చుకుంటారు అని అంటున్నారు. మొత్తానికి జగన్ అయినా బాబు అయినా ఎవరో ఒకరు ఈసారి సభలో కనిపించేది బహు తక్కువ అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## మేమంతా సోదరులం



ఒకే కొమ్మ పూవులం
ఒకే గూటి గువ్వలం
మేమంతా సోదరులం
ఒకే కడుపు కాయలం
ఒకే తండ్రి బిడ్డలం
ఒకే రుధిర ధారలం
నవ మాసాలు మోసిన
అమ్మ గర్భ ఫలములం
ఒకే ఇంటి వ్యక్తులం
ఒకే మింటి తారలం
మేము అన్నదమ్ములం
అనురాగపు కొమ్మలం
ఒకే కొలను కలువలం
ఒకే పొలం పంటలం
కన్నవారి ఆశలకు
మేము కదా! ప్రతిరూపులం
ఒకే తోట తావులం
ఒకే కోట వాసులం
సదనంలో సోదరులం
ఒకే ఊట జలములం
వేశభాషలేరైనాజి
భారతమ్మ పుత్రులం
సఖ్యత గల సోదరులం
మేమ భారతీయులం

**-గద్వాల సోమన్న**
9966414580



## ఫ్యాక్షన్ గ్రామాల్లో పోలీసుల కార్డెన్ సెర్చ్

**ధర్మవరం మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ధర్మవరం మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన ఓబులనాయన పల్లిలో ధర్మవరం రూరల్ ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని పలువురు అనుమానితుల ఇళ్లకు వెళ్లి తనిఖీలు చేశారు. ఎన్నికల కౌంటింగ్ దగ్గర పడుతున్న సందర్భంలో గ్రామంలో రాజకీయ పార్టీల కార్యకర్తల మధ్య ఎటువంటి కక్షలు, కార్పణ్యాలు ఉండకూడదని, గొడవలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాధితుడికి ధైర్యంచెప్పిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

**కళ్యాణదుర్గం మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శెట్టూరు మండల కేంద్రానికి చెందిన మూర్తి వెన్నెముక సమస్యతో బాధ పడుతున్నారు. డాక్టర్లు వెంటనే ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆపరేషన్ రూ. 1, 50, 000లు అవుతుందని వైద్యులు తెలిపారు. ఆపరేషన్ చేయకపోతే పెరాలసిస్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు. దిక్కుతోచని స్థితిలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను సంప్రదించాడు. స్పదించిన ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ శుక్రవారం రూ. 30, 000లు చెక్ అందజేశారు.

# ఈ నెల 31 నాటికి కౌంటింగ్ కేంద్రాలు సర్వం సిద్ధం

- కౌంటింగ్ విధుల్లో వెయ్యి మందికి పైగా అధికారులు, సిబ్బంది
- కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా నడుమ ఓట్ల లెక్కింపు
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, సీపీ పీహెచ్డీ రామకృష్ణ







**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో ఈ నెల 13న నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జూన్ 4న ఓట్ల లెక్కింపు జరపాల్సి ఉన్నందున ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలను అనుసరించి పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాలను ఈ నెల 31వ తేదీ నాటికి సర్వం సిద్ధం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ పీహెచ్డీ రామకృష్ణ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. పోలీస్ కమిషనర్ పీహెచ్డీ రామకృష్ణ, జాయింట్ కలెక్టర్, మైలవరం ఆర్వో పి.సంపత్ కుమార్బీ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, విజయవాడ సెంట్రల్ ఆర్వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి ఇబ్రహీంపట్నం, జూపూడిలోని నోవా, నిమ్రా కళాశాలల్లో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టేందుకు చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని.. ఈ ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. పనులను మరింత వేగవంతం చేసి ఈ నెల 31 నాటికి కౌంటింగ్ కేంద్రాల్లో 100 శాతం పనులు పూర్తిచేయనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని వసతులతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. వెయ్యి మందికి పైగా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, ఇతర సిబ్బంది కౌంటింగ్ విధుల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని.. సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా నడుమ ప్రక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సరైన విధంగా బ్యారికేడింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫలితాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా ద్వారా అందించేందుకు వీలుగా హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం, ఎల్ఈడీ టీవీలతో మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రౌండ్ల వారీగా ఫలితాలను మీడియాకు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అధికారులు, సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు తదితరులకు అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి నిబంధనల మేరకు మొబైల్ ఫోన్లకు అనుమతి లేనందున నియోజకవర్గాల వారీగా మొబైల్ ఫోన్లను భద్రపరిచేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ల నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు ఈవీఎంలను తీసుకెళ్లేందుకు, సిబ్బంది, అధికారులకు ఒకవైపు, అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు మరోవైపు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

### పటిష్ట భద్రత మధ్య లెక్కింపు: పోలీస్ కమిషనర్ పీహెచ్డీ రామకృష్ణ

కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా విధానాన్ని అమలుచేస్తున్నామని.. పాస్లు, గుర్తింపు కార్డులు కలిగిన వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల ఆవరణలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎట్టిపరిస్థితుల్లోనూ సెల్ఫోన్లను అనుమతించబోమన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ నడుమ పకడ్బందీగా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పార్కింగ్కు కూడా సరైన విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీలు టి.హరికృష్ణ, కె.చక్రవర్తి, డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు ఆర్వో బీహెచ్ భవానీ శంకర్, తిరువూరు ఆర్వో కె.మాధవి, నందిగామ ఆర్వో ఎ.రవీంద్రరావు, విజయవాడ పశ్చిమ ఆర్వో ఇ.కిరణ్మయి, జగ్గయ్యపేట ఆర్వో జి.వెంకటేశ్వర్లు, డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నశించాలి రౌడీయిజం! వర్ధిల్లాలి గాంధీయిజం!అ హింస పాలన కోరుతూ.......

## సత్యాగ్రహ నిరాహార దీక్షకి సిద్ధమౌతోన్న నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్

### రాష్ట్రంలో దేశంలో హింసాత్మక సంఘటనలపై కేంద్ర, రాష్ట్ర,ఎన్నికల కమిషన్ కు లేఖలు పంపిన నేటి గాంధీ



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాస్వామ్య పరిరక్షణకై శాంతి భద్రతల కొరకు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్కు నేటి గాంధీఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ లేఖలు పంపారు. ఆ లేఖల్లో మద్యపాన నిషేధం, మీ దగ్గర ఉన్న సిబ్బందులుబలగాలకన్నా శాంతి భద్రతలకు ఎంతో రక్షణ. అందుకే దేశ, రాష్ట్ర వ్యాప్తంగావెంటనే మద్యం నిషేధించాలని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ తరుపునసత్యాగ్రహ నిరాహర దీక్షను ఈ నెల 30 చేపట్టనున్నానని ఆ లేఖల్లో పేర్కొన్నారు.విజయవాడ భవనిపురం ఊర్మిళ నగర్ లోని గాంధీ ఆశ్రమంలో ప్రతినెల ప్రజా సమస్యల కొరకు 30 జనవరి1948నాడు మహాత్మా గాంధీ ని అతి దారుణంగా నాతూరామ్ గాడ్సే హత్య చేసిన రోజు భారత జాతికి గుర్తు చేసేందుకు ప్రతినెల 30వ తేదీనాడు వివిధ రూపాలలోమతసామరస్యం ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు, ఇలా ప్రజా కోరికలు నేర వేర్చాలని దీక్షలు చేయడం జరిగిందని ఆ లేఖల్లో వివరించారు. నేను గాంధీ, నాలో అంబేద్కర్ గా పోరాడుతాను. తాను ఫిబ్రవరి 20 -2024 రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందించిన వినతి పత్రంలోనిఒక భాగం, మద్యం, మత్తు పానీయములు నిషేధించమని, కఠిన చర్యలు చేపట్టమనిరౌడీ షీటర్లు ముందు జాగ్రత్తగా అరెస్టు చేయాలని కోరాను.పైగా నా ప్రచారంలో పోలింగ్ వేళ బాటిల్స్ పగలవచ్చునని, బాంబులు పేలవచ్చుననిచెప్పాను. నేను అన్నట్లుగానే ఎన్నికల సమయంలో జరిగింది. ఒక ఎమ్మెల్యేఒక ఓటరును కొట్టటంపై సరైన చర్యలు చేపట్టు లేదని ప్రజల అభిప్రాయం,నా అభిప్రాయము కూడా ఆ ఎమ్మెల్యేమీద 1993 కాలంలో రౌడీ షీట్ఉన్నదని తెల్సిందే.....మీరు చేపట్టే చర్యలు హస్యంగా ఉండకూడదు. ఆచార్యంగా ఉండాలి..శాంతియుతంగాను, చట్టపరంగాను, ప్రజాస్వామ్య రక్షణపై ప్రజలకు నమ్మకంకలగాలి. జూన్ 4 -2024 నాటికి ముందు, ఆ తరువాత ఘోరాతి ఘోరమైనఘటనలు జరుగుతున్నాయి.ప్రభుత్వ బలగాలు ఎంత సిబ్బందులున్నా, రక్షణ దళాలు వున్నా, వీటిని ఆపలేము.వీటికి ఒకటే మార్గం. రియల్ యాక్షన్, ఎన్నికల కమిషన్, ఒక కమిషన్ఏజంటుగా కాకుండా, రాజకీయ నాయకులకు తలవంచకుండా క్రిమినల్స్ నిఅరెస్టు చెయ్యాలి. మరచి పోకుండా వెంటనే మధ్యాన్ని బ్యాండ్ చెయ్యాలి..ఇన్నాళ్ళు మీరు తీసుకున్న రూపాయి అంటే జీతాలు ప్రజల సొమ్ము, అందుకు,విశ్వాసంగా దేశభక్తితో పనిచేయాలని, మతసామరస్యం కాపాడాలని గాంధీ తన లేఖల్లో పేర్కొన్నారు.ఒకే ఒక్కరికి ఏ విధమైన గాయాలు ఏర్పడకుండా ప్రజల రక్షణే ప్రజాస్వామ్య రక్షణఅని భావించి కఠిన చర్యలు చేపట్టాలని నేను చేస్తున్న సత్యాగ్రహనిరాహారదీక్ష అహింస పాలనకు మార్గంగా ఉండాలని అందుకు,మీ దేశభక్తిని చూడాలని కోరుతున్నానని పేర్కొన్నారు.

## విత్తన వేరుశెనగ పంపిణీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**రాయదుర్గం: మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుమ్మగట్ట మండలంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ శుక్రవారం సాయంత్రం పర్యటించారు. మండల కేంద్రంలోని వ్యవసాయ గోదాము వద్ద వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అర్హులైన ప్రతి రైతుకు విత్తన వేరుశనగ పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీవో రాణీసుశ్మిత, మండల వ్యవసాయ అధికారి, తదితర అధికారులు పాల్గొన్నారు.



పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ నిమ్మరాజు జీబీ మురళీ కృష్ణ భారత దేశంలో ప్రతిష్టాత్మకమైన ఐఐఎం కలకత్తాలో లీడర్ షిఫ్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో పాల్గొని ఉన్నతాధికారుల అభినందనలు పొందుతున్న చిత్రం **వార్త ప్రభ, విజయవాడ**

## ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్ వర్తించదన్న తీర్పు పై హర్షం




**మల్కాజిగిరి, మే 24 (వార్తా ప్రభ ప్రతినిధి) :** పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు ముస్లింలకి ఓబీసీ రిజర్వేషన్ వర్తించదని ప్రకటించడం పట్ల దేశవ్యాప్తంగా ఓబీసీ మోర్చా హర్షం వ్యక్తం చేస్తూ మతానికి కాదు కులాలకు రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. అందులో భాగంగా శుక్రవారం సైనిక్ పురి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి తీర్పుకు అనుకూలంగా మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జేవీఎస్ మంగేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి భానుచందర్, కన్వీనర్ మల్కాజిగిరి విఠోభా, కో కన్వీనర్ కిరణ్, నీలం శ్రీనివాస్, ఉప్పల్ నియోజకవర్గం నుండి రమేష్ యాదవ్ , నాదం, వంశరాజ్ మల్లేష్ , లక్ష్మణ్ గౌడ్, రమేష్ గౌడ్, దిండిగలవెంకటేశం, వేణు యాదవ్, బండారు శ్రీనివాస్, పర్వతాలు, ఉదుత, నవీన్, బాలచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలిసిన ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో కేశినేని శివనాథ్ (చిన్ని)ను ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్.బేగ్ తో కలిసి వచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ ఇక్బాల్ మీడియాతో మాట్లాడుతూ విజయవాడ ఎంపీగా కేశినేని శివనాథ్ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలవబోతున్నారనే సమాచారంతోనే వైసీపీ దాడులు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. అలాగే కౌంటింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మాట్లాడుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నరసింహాచౌదరి, జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్

### పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు



**పొదలకూరు మే 24 (వార్తాప్రభ)** నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు తెలిపారు.శుక్రవారం పట్టణంలోని విఘ్నేశ్వర కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీ.ఐ.రాంబాబు మాట్లాడుతూ యువత గంజాయి మద్యం గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.మద్యం తాగి వాహనాలు అతి వేగంగా అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పెట్రోల్ బంకుల్లో బాటిళ్ళు,క్యాన్లలో పెట్రోల్ అమ్మకూడదన్నారు.అలాగే టపాసులను స్టాక్ చేయడము విక్రయించడం చేయరాదన్నారు. ర్యాలీలు నిర్వహించడం గుంపులు గుంపులుగా ఉండడం నిషిద్ధమన్నారు.ఎలక్షన్ కోడ్ పూర్తయ్యేంతవరకు కార్డన్ సెర్చ్ కొనసాగుతుందన్నారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకో వాలని సూచించారు.సరైన పత్రాలు లేని 09 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో మనుబోలు ఎస్సై అజయ్ పొదలకూరు మనుబోలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గాస్నానాల ఘాటు వద్ద నదిలో దూకి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

- ఫలించని ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది యత్నాలు



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెజవాడ కనకదుర్గమ్మ స్నానాలు ఘాట్ వద్ద వూరూ పేరు తెలియని గుర్తు తెలియని సుమారు 50 సంవత్సరాల వ్యక్తి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం ఉదయం జరిగింది. వన్ టౌన్ పోలీసులు కథనం ప్రకారం శుక్రవారం ఉదయం సుమారు 11.00 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని ఒక వ్యక్తి వయస్సు సుమారు 45 నుండి 50 సంవత్సరములు విజయవాడ కృష్ణా నదిలో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.ఐతే అతనికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు పోలీసులకు లభించలేదు. సమాచారం అందుకున్న ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది,అగ్నిమాపక వాహనం సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని నదిలో దూకిన వ్యక్తి ప్రాణాలు నిలపాలని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఆ వ్యక్తిని బయటకు తెచ్చి ప్రాణాలు కాపాడడం కోసం ప్రాథమిక చికిత్స, సపర్యలు, చేపట్టారు.అప్పటికే నీళ్లు తాగడం వల్ల అతను వూపిరి నిలబెట్టలేక పోయారు. మృతదేహానికి పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ మృతుని గుర్తించిన వారు వివరములు విజయవాడ 1 టౌన్ సి ఐ ని సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు. సంప్రదించాల్సిన ఫోన్ సి ఐ సెల్ నెంబర్ 9440627076,వన్ టౌన్ ఎస్ ఐ సెల్ నెంబర్ 8897788009.

# రాష్ట్రంలో పోలీసుల,ప్రజలసంక్షేమం కోరుతూ రాష్ట్ర డి జీ పి హరీష్ కుమార్ గుప్తా కి వినతిపత్రం అందజేత



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తరాష్ట్రంలో ఉన్న కానిస్టేబుల్ లకు అలోవెన్సు అందించాలని ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతూ తెదేపా నాయకులు డి జీ పి కి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో జూన్ 4వ తేదీన జరగబోయే ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్త కి వినతి పత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఎం.డి. ఇక్బాల్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ అందజేశారు. రేయింబవళ్లు నిర్విరామంగా శాంతిభద్రతల పర్యవేక్షణ లో విధులు నిర్వహిస్తున్న పోలీసుల సంక్షేమం కోసం, అలాగే ఈ నెల 13 న జరిగిన ఎన్నికల్లో చోటుచేసుకున్న అవాంచనీయ సంఘటనలు,హత్యలు దాడులు, శాంతిభద్రతల విఘాతం దృశ్యాలు దృష్టిలో పెట్టుకొని డి జి పి కి ఓట్ల లెక్కింపు గడువుకు ముందస్తు చర్యలగా వినతిపత్రం అందించడం అభినందనియమే....

# వైసిపి గుండాలను కఠినంగా శిక్షించాలి - కేశినేని శివనాథ్ (చిన్ని)





**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైసీపీ కార్యకర్తల దాడిలో గాయపడిన బాధితులను శుక్రవారం విజయవాడ పార్లమెంట్ ఎన్డీయే కూటమి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) పరామర్శించారు. పశ్చిమ నియోజకవర్గంలో పోలింగ్



రోజు వైసిపి గుండాల దాడిలో గాయలపాలైన టిడిపి కార్యకర్త గెడ్డం జయచంద్ర, పోలింగ్ బూత్ ఏజెంట్స్ మువ్వ విజయశ్రీ, శ్యామ్ , కోటి శ్రీను లను టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ శుక్రవారం విడివిడిగా వాళ్ల స్వగృహంలో కలిసి పరామర్శించారు. భవానీపురం 42వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ చైతన్య రెడ్డి, ఆమె భర్త ప్రసాద్ రెడ్డి అనుచరులు తన ఓటు వేయటానికి వెళుతున్నటిడిపి కార్యకర్త గెడ్డం జయచంద్రను దొంగ ఓటు వేయటానికి వచ్చాడనే సాకుతో దాడి చేశారు. ఈ దాడిలో జయచంద్రకు ముక్కు విరగటంతో ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. అలాగే అదే డివిజన్ లో బూత్ ఏజెంట్స్ గా పనిచేసి...వైసిపి గుండాల చేతిలో గాయపడిన జిల్లా తెలుగు మహిళా సంఘం కార్యదర్శి మువ్వవిజయశ్రీ, ఆమె భర్త శ్యామ్ ను కలిసి ధైర్యం చెప్పారు. దొంగ ఓట్లు పడకుండా అడ్డకుంటున్నామనే కారణంతో మహిళనని కూడా చూడకుండా జుట్టు పట్టి లాగి కిందపడేశారని, అడ్డుకోవటానికి వచ్చిన తన భర్త శ్యామ్ పై కూడా దాడి చేశారని చెప్పి కన్నీటి పర్యంతం చెందారు. ఇక 50వ డివిజన్ లో దాడికి గురైన బూత్ ఏజెంట్ కోటి శ్రీను ను కూడా కలిసి జరిగిన దారుణాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ బాధితులకి న్యాయం జరిగేలా చూస్తానని మాట ఇచ్చారు. ఈ దాడులకి పాల్పడిన వైసిపి అసాంఘిక శక్తులపై పోలీసులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. వైసిపి రౌడీమూకలు దాడికి పాల్పడినట్లు వీడియోలు వున్నా ఇంకా అదుపులోకి ఎందుకు తీసుకోలేదో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. స్థానిక పోలీసులు సరైన రీతిలో చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని....తమ పార్టీవారిపై దాడి చేసిన వైసిపి గుండాలను కఠినంగా శిక్షించేవరకు ఈ విషయాన్ని విడిచిపెట్టనని కేశినేని శివనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ ప్రెసిడెంట్ ముదిరాజ్ శివాజీ, 41వ డివిజన్ ప్రెసిడెంట్ పత్తి నాగేశ్వరరావు, 40వ డివిజన్ ప్రెసిడెంట్ చిన్న అబ్బయ్య, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, 50వ డివిజన్ ప్రెసిడెంట్ గంగాధర రెడ్డి, 51వ డివిజన్ ప్రెసిడెంట్ కుంచం దుర్గారావులతో పాటు టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు...

# కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవితం చరిత్ర రాస్తారు

- ఆ చరిత్ర పుస్తకంలో బుద్దా వెంకన్న అనే నాకు ఓ పేజీ తప్పకుండా ఉంటుంది
- రాష్ట్రంలో 130 సీట్లతో ఎన్డీయే కూటమి గెలుపు ఖాయం
- ధీమా వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న




**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన జీవిత చరిత్ర రాస్తారని ఆ పుస్తకంలో బుద్దా వెంకన్న అనే తనకు ఓ పేజీ వుంటుందని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మీడియా సమావేశంలో ప్రకటించారు, శుక్రవారం ఉదయం విజయవాడలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి కి 130 సీట్లు వస్తాయని,ఇటీవల జరిగిన పోలింగ్ లో కూటమికే ప్రజలు పట్టం కట్టారని ఆయన ప్రకటించారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.2019 వరకు టీడీపీని చంద్రబాబు ఒక్కరై నడిపించారు ఆ తర్వాత చంద్రబాబుతో పాటు లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి.. నాలుగు దిక్కులుగా పార్టీ కోసం పని చేశారు. గత ఎన్నికలలో 23 సీట్లు టీడీపీకి వస్తే పార్టీ పని అయ్యిందని ఆనాడు పదవులు అనుభవించిన వారే వెటకారం చేశారని గుర్తు చేశారు. ఈ ఐదేళ్లు టీడీపీ కోసం చంద్రబాబు కుటుంబం మొత్తం నిలబడింది వారికి అండగా లక్షలాది మంది కార్యకర్తలు, ప్రజలు అండగా నిలిచారు.చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే ముహూర్తం కూడా ఖరారు అవుతుందని బుద్దా అన్నారు.చంద్రబాబు రాముడు అయితే.. ఆంజనేయుడిగా నేను విధేయుడిగా ఉన్నానునేను సీటు ఆశించినా.. ఇవ్వలేకపోయినా.. చంద్రబాబు కోసమే పని చేశాను. నా దేవుడి కోసం నా రక్తంతో కాళ్లు కడిగా.. ప్రపంచంలోనే ఇలా ఎవరూ చేసి ఉండరన్నారు.ఆరోజు చంద్రబాబు ను నాకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశాను.. పరిస్థితిని బట్టి ఇవ్వలేకపోయారు.కానీ ఇప్పుడు చంద్రబాబును డిమాండ్ చేయాలని అనుకుంటున్నా....... 226రోజుల్లో 3వేల 132 కిలోమీటర్లు నారా లోకేష్ పార్టీ కోసం పాదయాత్ర చేశారు. గతంలో వైయస్, చంద్రబాబు, జగన్ లు పాదయాత్ర చేశారు. వీరిలో జగన్ పాదయాత్ర మాత్రం వెరైటీ.. శుక్ర, శని,ఆది వారాలు మాత్రం ఆయన విశ్రాంతి తీసుకున్నారని హేళన చేశారు.లోకేష్ తన పాదయాత్ర ద్వారా లక్షలాది మంది అభిమానం సంపాదించారు.అచ్చెంనాయుడు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా బాగా పని చేశారని కితాబిచ్చారు.ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలుపొంది.. అచ్చెంనాయుడు మంత్రి వర్గంలోకి వెళ్లనున్నారుచంద్రబాబు అమరావతిలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే...నారా లోకేష్ ను టీడీపీ అధ్యక్షుడిగా ప్రకటించాలని చంద్రబాబును డిమాండ్ చేస్తున్నానని బుద్దా సూచించారు.చంద్రబాబు కు రక్తం తో కాళ్లు కడిగిన నేను.. ఈ డిమాండ్ చేసే హక్కు నాకుందనే అడుగుతున్నా..నా కోసం నేను ఏదీ అడగలేదు.. పార్టీ కోసమే లోకేష్ ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేస్తున్నా....నారా లోకేష్ కు రాష్ట్ర పార్టీ సారథ్య బాధ్యతలు అప్పగిస్తే మరో 30 యేళ్లు టీడీపీకి తిరుగు ఉండదని బుద్దా అభిప్రాయం వ్యక్తం చేశారు. చంద్రబాబు కు ప్రభుత్వ బాధ్యతలు, పార్టీ బాధ్యతలు అంటే కొంత ఇబ్బంది ఉందని గతంలో ఆయనే ప్రకటించారు.ప్రజా ప్రభత్వానికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే, తెలుగుదేశం పార్టీ కి నారా లోకేష్ అధ్యక్షుడు అయితేనే మంచి జరుగుతుందని బుద్దా అన్నారు. లోకేష్ తన పాదయాత్ర ద్వారా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. అందరి ఆదరణ, అభిమానం పొందారు. పసుపు జెండా రెపరెపలాడాలంటే.. లోకేష్ కు బాధ్యతలు అప్పగించాలని చంద్రబాబును డిమాండ్ చేస్తున్నా అని బుద్దా అన్నారు.చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం, నారా లోకేష్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఒకేరోజు జరగాలి అచ్చెంనాయుడు ను తొలగించారని కొంతమంది కుట్రలు కూడా చేస్తారని జోష్యం చెప్పారు. కానీ ఇంతకాలం ఆయన చేసిన సేవకు.. మంత్రి వర్గంలో చంద్రబాబు సముచిత స్థానం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.బీసీ నేతగా అచ్చెంనాయుడుకి ప్రమోషన్ ఇచ్చి, కీలకమైన మంత్రి పదవి ఇవ్వాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నాం బీసీ, ఎస్సీ, ఎస్టీలందరూ కూడా అచ్చెంనాయుడికి ప్రమోషన్ ను ఆమోదిస్తారు.టీడీపీ అభివృద్ధి కోసం, భవిష్యత్ కోసం నారా లోకేష్ కు అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలన్నారు.చంద్రబాబు సీఎం గా, లోకేష్ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఒకే రోజు చేపట్టడం ద్వారా ఒక చరిత్రగా మిగులుతుందినారా లోకేష్ కు మంత్రి పదవి ఇవ్వాలని నేను అడగడం లేదు.. అధ్యక్షుడిని మాత్రమే చేయమని అడుగుతున్నాంఒక బీసీ నేతగానే నేను చంద్రబాబును ఈ విషయంలో డిమాండ్ చేస్తున్నా అచ్చెంనాయుడు, నారా లోకేష్ లు కూడా పరిస్థితి అర్థం చేసుకుని ఆ విధంగా బాధ్యతలు తీసుకోవాలని కోరుతున్నాం....టీడీపీలో నాలాగా పోరాటం చేయని వాళ్లు కూడా టిక్కెట్లు తెచ్చుకున్నారనిచిత్తశుద్ధితో పని చేసిన మాకు సీట్లు ఇవ్వకపోయినా.. చంద్రబాబుపై అభిమానంతో పని చేస్తున్నాం అని మనసులో ఆవేదన బయటకు వెళ్లగక్కారు.పిన్నెల్లి అరాచకాలకు మొదటి బాధితుడిని నేనే....నేను, బోండా ఉమ అటు వెళుతున్నామని తెలిసి మా పైదాడి చేసేందుకు వేలం పాట పెట్టారు.తురగా కిషోర్ అనే వాడు వేలం పాట పాడుకుని మరీ.. కర్రతో మా పై దాడి చేశాడుకారులో కూర్చున్న మమ్మలను చంపేందుకు ప్రయత్నం చేసిన తీరు అందరూ చూశారు.స్థానిక కక్షలకు... మమ్మలను బలి చేయాలని దాడి చేశారుమేము పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేయాలని వెళితే.. మాపై దాడి దుర్మార్గం కాదా?నాలుగు సార్లు ఎమ్మెల్యే అయితే ప్రజలపై దాడులు చేస్తారాఇటువంటి వారిని ఎన్ కౌంటర్ చేస్తేనే.. ప్రజాస్వామ్యానికి మేలు జరుగుతుంది.ఇప్పటికే నోటి దూల ఉన్న వైసీపీ ఎమ్మెల్యేలు విదేశాలకు పారిపోయేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని ఎద్దేవా చేశారు.జూన్ 4 తర్వాత ఏపీలో వైసీపీ కథ సమాప్తంపిన్నెల్లి మమ్మలను హత్య చేసేంత పగ ఏమీ లేదు .వ్యక్తిగతంగా ఎటువంటి వివాదాలు లేకపోయినా.. చంపేయమన్నారు.పిన్నెల్లి నైజం ఏమిటో ప్రజలు కూడా ఆలోచన చేయండి.. ఆరోజు మేము చెబితే అర్థం కాలేదు.. ఇప్పుడు అతడి అరాచకాలు ప్రజలకు అర్థం అయ్యాయి పిన్నెల్లి, కిషోర్ లాంటి వాళ్లను చట్టపరంగా శిక్షించి జైల్లో వేయాలని ఆనాటి చేదు అనుభవాలు బుద్దా నెమరు వేసుకున్నారు.చాలా చోట్ల వైసీపీ నాయకులే .. టీడీపీ వారిపై భౌతికంగా దాడి చేశారు. కొడాలి నాని, వంశీ, అంబటి రాంబాబు, రోజా, ద్వారంపూడి వంటి వారు నోటిదూలతో దాడి చేశారు. వీరందరి పేర్లు రెడ్ బుక్ లో ఉన్నాయి.. కూటమి అధికారంలోకి వచ్చాక... చట్టపరంగా చర్యలు తీసుకోవడం ఖాయమని బుద్దా ప్రకటించారు. ఈ సమావేశంలో తెదేపా సీనియర్ నాయకులు కూడా పాల్గొన్నారు.

# జక్కంపూడి కాలనీలో వెస్ట్ జోన్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు

- అణువణువునా జల్లెడ పట్టిన పోలీసులు
- ఉలిక్కిపడ్డ కాలనీ వాసులు
- సరైన ఆధారాలు లేని 25 మోటారు సైకిళ్లు, 3 ఆటోలు స్వాధీనం
- అసలైన నేరస్తులకు ముందే సమాచారం అందిందా
- ఐరిష్ పరీక్షల్లో ఒక్కడైనా పాతనేరస్తులు దొరకని వైనంపై పలు అనుమానాలు



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వెస్ట్ జోన్ లో కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలోని జక్కంపూడి కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వెస్ట్ జోన్ పరిధిలోనే ఎంతో సమస్యాత్మక ప్రాంతాల్లో ఒకటో స్థానంలో నిలిచే ఈ ప్రాంతాన్ని టార్గెట్ చేసి పోలీసులు తనిఖీలు నిర్వహించగా పలువురు హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకున్నారు. నేర స్వభావం కలిగిన మరికొందరు ఉలిక్కిపడి తోచిన రీతిలో పరారయ్యారు. ఎన్.టి.ఆర్.జిల్లా 2024సం. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల లెక్కింపు నిర్వహణ దృష్టిలో పెట్టుకొని నగర పోలీస్ కమీషనర్ పి హెచ్ డి రామకృష్ణ, ఆదేశాల మేరకు డి.సి.పి. హరి కృష్ణ పర్యవేక్షణలో వెస్ట్ డివిజన్ ఏ.సి.పి. మురళీ కృష్ణా రెడ్డి, ఇన్స్పెక్టర్ టి.గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారు జామున జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ లో కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. రానున్న కౌంటింగ్ నేపథ్యంలో 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిది లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అడ్డాగా మారిన ఈ కాలనీలో ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా, అలాగే కొత్త వ్యక్తులు ఎవరు ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండేలాగా జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ గ్రామాలలో క్షుణ్ణంగా ఐదు బ్లాకులలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 25 మోటార్సైకిల్స్ , 3 ఆటోలను స్వాధీనం చేసుకొన్నారు. ఆ ధ్రువపత్రాలను వెరిఫై చేసిన అనంతరం సంబంధిత వాహన యజమానులకు వాహనాలను అప్పగిస్తామని ఏ సి పి మురళీకృష్ణ రెడ్డి తెలిపారు.గ్రామాలలో ఏదైనా చిన్న సమస్య ఏర్పడిన యెడల పోలీసు వారికి తెలియజేసిన యెడల సత్వరమే చర్యలు తీసుకుంటామని,శాంతియుత పరిరక్షణ కొరకు పోలీస్ సిబ్బంది ఎల్లప్పడు అందుబాటులో ఉంటారని ఏ సి పి మురళి కృష్ణ రెడ్డి , మరియు టూ టౌన్ ఇన్స్పెక్టర్ గణేష్ తెలియ చేశారు.కాగా ఐరిష్ వాహనం ద్వారా వందలాది మంది అనుమానితులను ఐరిష్ పరీక్షలు నిర్వహించారు. ఐతే గంజాయి అమ్మకాలు, వ్యభిచారం, దొంగలకు షెల్టర్ జోన్ గా ఉన్న ఈ ప్రాంతాల్లో 25 మోటర్ సైకిళ్లు 3 ఆటోలు ఆధారాలు లేనివి తేలాయంటే అక్కడ పరిస్థితి ఎలా వుందో చెప్పకనే అర్థమౌతుంది.అసలు నేరస్తులకు ముందుగానే సమాచారం అందిందనే అనుమానం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

# మళ్లీ జగనే ముఖ్యమంత్రి

- 120 పైబడి సీట్లతో విజయం తథ్యం
- మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు



**ఇబ్రహీంపట్నం మే 24(వార్తా ప్రభ ప్రతినిధి)**:- ఇటీవల జరిగిన ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా 120 సీట్లకు పైబడి వైయస్సార్సీపీకి రానున్నాయని, మళ్లీ తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని మాజీ శాసనసభ్యులు జ్యేష్ఠ రమేష్ బాబు అన్నారు.ఈ ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరుగులేని మెజారిటీతో అధికారాన్ని చేపట్టనున్నారని ఆయన జోస్యం చెప్పారు. గడచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రవేశపెట్టి, అమలు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు లక్షలాదిమంది బడుగు, బలహీన వర్గాలకు ఉపయోగపడ్డాయని, ఆ పథకాలు పొందిన లబ్ధిదారులంతా జగన్మోహన్ రెడ్డికి ఏకపక్షంగా పట్టం కట్టారన్నారు. అదేవిధంగా వైట్ కాలర్స్ కొందరు కూటమికి ఓట్లు వేసిన వైనంపై బలహీనవర్గాలంతా ఏకమయ్యారన్నారు. ముఖ్యంగా మహిళలు జగన్మోహన్ రెడ్డికి ఏకపక్షంగా మద్దతు ప్రకటించి తమ సత్తాను ఓట్లు వేయటం ద్వారా నిరూపించబోతున్నారన్నారు. ఎన్డీఏ కూటమిలో మూడు పార్టీలతో పాటు, ఇండియా కూటమిలో నాలుగు పార్టీలు అన్ని జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా అతనిని ఓడించేందుకు సర్వశక్తులు ఒడ్డాయన్నారు. అయినప్పటికీ పద్మవ్యూహంలో అభిమన్యుడులా కాకుండా కురుక్షేత్రంలో అర్జునుడు మాదిరిగా వారి ఎత్తులు పై ఎత్తులను చిత్తు చేస్తూ తనదైన రాజకీయ చతురతతో పేద బడుగు బలహీన వర్గాల మద్దతుతో మళ్ళీ తిరుగులేని మెజారిటీతో అధికారాన్ని చేపట్టబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానికుడైన సర్నాల తిరుపతిరావుకు మైలవరం అసెంబ్లీ స్థానాన్ని కేటాయించి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఆపద్బాంధవుగా నిలిచిపోయారన్నారు. జగనన్న ఆశయానికి, లక్ష్యానికి అనుగుణంగా మైలవరం నియోజకవర్గ వైయస్సార్సీపి శ్రేణులంతా కష్టపడి పనిచేశారని సర్నాల తిరుపతిరావు భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నట్లు జేష్ట పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్సిపి శ్రేణులు జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అంకితభావంతో కలిసికట్టుగా పనిచేశారని, బలహీనవర్గాల, మహిళల ఆరాధ్యుడైన జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారం చేపట్టి రాబోయే ఐదేళ్లలో గతం కంటే మరింత అభివృద్ధి, సంక్షేమాన్ని జోడించి రాష్ట్రాన్ని ప్రగతి పదంలోకి తీసుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని జ్యేష్ఠ రమేష్ బాబు తెలిపారు.

# వైభవంగా శ్రీ బాల చౌడేశ్వరి ఉత్సవాలు

## అమ్మవారి గ్రామోత్సవంలో ప్రభల నృత్యాలు విన్యాసాలు






**అనుమసముద్రంపేట మే 24 (వార్తాప్రభ)** బాణాసంచా పేలుళ్లు నవరంగి మేళాలు డప్పు వాయిద్యాలు తొగట వీర క్షత్రియుల కత్తి స్వాములు ప్రభల విన్యాసాలు నృత్యాలుతో శ్రీ బాలా చౌడేశ్వరి అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది.ఏ ఎస్ పేట మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ బాల చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవ కార్యక్రమం గురు శుక్రవారాల్లో వైభవంగా నిర్వహించారు.గురువారం రాత్రినుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు వైభవంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించామని తొగట వీర క్షత్రియులు తెలిపారు. మూడేళ్లకోసారి జరిగే ఈ ఉత్సవాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇప్పటివరకు ఆలయ నిర్మాణం తర్వాత రెండు సార్లు నిర్వహించామని ఇది మూడవసారి నిర్వహిస్తున్నామని తెలిపారు.శుక్రవారం తెల్లవారుజామున జ్యోతులు విన్యాసాలు ప్రత్యేక తొగట వీర క్షత్రియుల విన్యాసాలు నిర్వహించారు.స్థానిక అమ్మవారి ఆలయం నుంచి ప్రధాన వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. వేలాదిమంది నేత కార్మికులు వారి బంధువులు స్నేహితులుతో ఏఎస్పేట జనంతో కిక్కిరిసింది.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దూరప్రాంత బంధువుల సైతం తరలివచ్చారు.ఆలయాన్ని విద్యుత్ అలంకరణలతో డెకరేషన్ చేశారు.గ్రామంలోని ప్రధాన వీధుల్లో విద్యుత్తు లైటింగ్ ఏర్పాటు చేశారు

# నకిలీ విత్తనాలు అరికట్టాలి

## ఏ.ఓ. కు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు గడ్డం నాగేంద్ర వినతి

**ఎమ్మిగనూరు,మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు తాలూకు లో ఉన్న ఫర్టిలైజర్ షాప్స్ లో నకిలీ విత్తనాలు నకిలీ మందులు పై చర్యలు తీసుకోవాలని ఏవో కి వినతి పత్రం అందజేసిన రాయలసీమ మాల



మహానాడు అధ్యక్షుడు గడ్డం నాగేంద్ర కర్నూలు జిల్లా అధ్యక్షులు మద్దెల సిద్ధరాముడు, కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మిగనూరు ఏవో కి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో రాయలసీమ మాల మహానాడు అధ్యక్షుడు గడ్డం నాగేంద్ర మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ మొదలైనది కాబట్టి ఎమ్మిగనూరు ప్రాంతంలో ఉన్నటువంటి ఫర్టిలైజర్ షాప్స్ లో , నకిలీ విత్తనాలు, అలాగే ఎరువు మందులు, సరఫరా చేస్తూ, కొత్త బ్రాండ్లతో రైతులను నట్టేట ముంచుతూ అధిక ధరలకు విక్రయిస్తున్న ఫర్టిలైజర్ షాపులను వెంటనే సీజ్ చేయాలని మాల మహానాడు తరపున డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇటు తెలంగాణ బార్డర్, అటు కర్ణాటక బార్డర్ , ఇటు కోడుమూరు పత్తికొండ కాన్స్టిట్యూషన్ నుండి వస్తున్న రైతులు ఇక్కడ విత్తనాలు ఎరువులు తీసుకోవడం జరుగుతుంది.మరి అలాంటి రైతులకు చదువు లేదు కాబట్టి ,కొత్త రకం బ్రాండ్లను ఫర్టిలైజర్ యజమానులు మోసపూరితంగా ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు, మరి అలాంటి షాపులను వెంటనే సీజ్ చేయాలని ,వారిపైన కేసులు నమోదు చేయాలని ఎమ్మిగనూరు ఏవో కి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు అలాగే మాల మహా నాయకులు పాల్గొన్నారు.

# ఈత పోటీల్లో విజేతలకు అభినందనల వెల్లువ



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాన్ ఇండియా మాస్టర్ నేషనల్ గేమ్స్ పెడరేషన్ వారీ ఫస్ట్ ఫెడరేషన్ కప్ నేషనల్ మాస్టర్ గేమ్స్ 22,23 తారికుల్లో హైదరాబాద్ లో నిర్వహించిన ఈత పోటీలలో బహుమతులు సాధించిన మహిళా స్విమ్మర్లకు ఎగ్జిక్యూటివ్ క్లబ్ యాజమాన్యం అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో 35 టు 39 వయసు కేటగిరీలో చిగులూరి గౌతమి,5 బంగారు 1వెండి 1కాంస్యం పతకాలు సాధించింది,200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో బంగారు పతకం,100 మీటర్ల బటర్ఫ్లై లో బంగారు పతకం,200 మీటర్ల ఇండివిడ్యువల్ మిడ్లేలో బంగారు పతకం,200 మీటర్ల ఫ్రీ స్టైల్ లో రజత పతకం,400 మీటర్లు ఫ్రీ స్టైల్ రిలే లో బంగారు పతకం 200 మీటర్ల మిక్స్ మిడ్లే రిలే లో కాంస్య పతకం సాధించారు. 40-45 వయసు కేటగిరీలో ఆర్. న్ రామలక్ష్మి 200 బ్యాక్ స్ట్రోక్ లో బంగారు పతకం,100 మీటర్ల బటర్ఫ్లై లో బంగారు పతకం,200 మీటర్ల బటర్ఫ్లై లో బంగారు పతకం 200 మీటర్ల బ్రెస్ట్రోక్లో కాంస్య పతకం,200 మీటర్ల ఇండివిడ్యువల్ మిడ్లే లో రజత పతకం,200 మీటర్ల రిలే లో బంగారు పతకం,200 మీటర్ల మిక్స్ మిడ్లే రిలే లో కాంస్య పతకం సాధించారు.45-49 కేటగిరీలో సిహెచ్ రజిని వంద మీటర్ల బటర్ఫ్లై లో బంగారు పతకం,50 మీటర్ల బటర్ఫ్లై లో బంగారు పతకం,50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో కాంస్య పతకం,200 మీటర్ల రిలే లో బంగారు పతకం,200 మీటర్ల మిక్స్ మిడ్లేలో రజత పతకం సాధించారు. ఈ మాధవి లత 100 మీటర్ల ఫ్రీ స్టైల్ లో రజత పతకం,100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో కాంస్య పతకం,100 మీటర్ల బటర్ఫ్లై లో రజత పతకం 50 మీటర్ల బటర్ఫ్లై లో రజత పతకం,200 మీటర్ల మిక్స్ మిడ్లే లో కాంస్య పతకం సాధించారు. 52-54 వయసు కేటగిరీలో పి.వనజ కుమారి 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో రజత పతకం,100 మీటర్ల ఫ్రీ స్టైల్ లో రజత పతకం,100 మీటర్ల బ్యాక్ స్టాక్ లో రజత పతక%శీ%,200 మీటర్ల మిక్స్ మిడ్లే రిలే లో కాంస్య పథకం సాధించారు.52-54 వయసు కేటగిరీలో పి. జ్ఞానేందర్ 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో కాంస్య పతకం 200 మీటర్ల బటర్ఫ్లై లో రజత పతకం, 400 మీటర్ల ఫ్రీ స్టైల్ లో కాంస్య పతకం,50 మీటర్ల బటర్ఫ్లై లో కాంస్య పతకం,200 మీటర్ల మిక్స్ మిడ్లె రిలే లో రజత పతకం సాధించారు . 45-49 వయసు కేటగిరీలో ఎగ్జిక్యూటివ్ క్లబ్ కోచ్ మండల రాధిక 200 మీటర్ల రిలే లో బంగారు పతకం,200 మీటర్ల మిక్స్ మిడ్లే రిలే లో రజత పతకం సాధించారు.పతకాలు సాధించిన స్విమ్మర్లకు ఎగ్జిక్యూటివ్ యాజమాన్యం లలిత ప్రసాద్ , మేనేజర్ శ్రీహరి అభినందనలు తెలిపారు. ఇలాంటి పథకాలు ఎన్నో సాధించాలని అన్నారు...

# ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు కీలక ఘట్టం

**ఈ దశను విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయసహకారాలు అందించాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధుల సహకారంతో ప్రజాస్వామ్య స్ఫూర్తితో జిల్లాలో పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని.. ఇదే స్ఫూర్తిని కొనసాగించి సరైన సహకారమందించి కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు కోరారు.సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులతో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. జూన్ 4న ఇబ్రహీంపట్నం, జూపూడిలోని నోవా, నిమ్రా కళాశాలల్లో నిర్వహించనున్న కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈవీఎంలో నమోదైన ఓట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించే విధానంలో వివిధ దశలను క్షుణ్నంగా వివరించారు. కౌంటింగ్ ఏజెంట్ల నియామకానికి సంబంధించి అర్హతలు, కౌంటింగ్ హాల్‌లో ప్రవర్తనా నియమావళి, గోప్యతా నిర్వహణ, కౌంటింగ్ హాలు లే అవుట్ తదితరాలతోపాటు వివిధ ఫారాల సమాచారాన్ని వివరించారు. అభ్యర్థులు 18 ఏళ్లు, ఆపై ఉన్నవారిని కౌంటింగ్ ఏజెంట్‌గా నియమించుకోవాలన్నారు. అభ్యర్థి కౌంటింగ్ టేబుళ్ల సంఖ్య ఆధారంగా ఏజెంట్లను నియమించుకోవచ్చన్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని.. అందువల్ల ఏడు గంటలకల్లా కౌంటింగ్ ఏజెంట్లు హాజరై ఉండాలన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 1,792 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఓట్ల లెక్కింపునకు ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుళ్లు చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని.. ఒకవేళ ఎవరైనా తీసుకొస్తే వాటిని భద్రపరచడం కోసం నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్ నియామకపత్రాన్ని, గుర్తింపు కార్డును రిటర్నింగ్ అధికారికి చూపించిన తర్వాత కౌంటింగ్ హాల్‌లోకి అనుమతించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ హాల్‌లో కచ్చితమైన క్రమశిక్షణ పాటిస్తూ రిటర్నింగ్ అధికారికి సహకరించాలన్నారు. రౌండ్ల వారీగా ఫలితాలు తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పటిష్ట భద్రత మధ్య నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది తదితరులకు అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించడం జరుగుతుందని.. ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అనేది ఓ కీలక ఘట్టమని.. ఈ దశను విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహాయసహకారాలు అందించాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు. సమావేశంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీనివాసరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు

# విశాఖ చేరుకున్న కంబోడియా బాధితులు

**హ్యూమన్ ట్రాఫికింగ్ గ్యాంగ్ కేసులో కీలక పురోగతి**

**ఆపరేషన్ కంబోడియాపై విశాఖ సీపీ రవిశంకర్**



**విశాఖపట్నం మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలో సంచలనం సృష్టించిన హ్యూమన్ ట్రాఫికింగ్ గ్యాంగ్ కేసులో కీలక పురోగతి సాధించామని విశాఖ సీపీ రవిశంకర్ తెలిపారు. కంబోడియా బాధితుల్లో విశాఖపట్నంకు చెందిన 58 మందిని రక్షించి, శుక్రవారం నగరానికి తీసుకొచ్చామని ఆయన వెల్లడించారు. ఈ ముఠా వెనుక ఉన్న చైనా గ్యాంగ్ను పట్టుకుంటామని సీపీ తెలిపారు. హ్యూమన్ ట్రాఫికింగ్ కేసు విచారణకు విశాఖపట్నం సీపీ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. 20 మందితో సిట్ బృందం ఏర్పడింది. జాయింట్ సీపీ, ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్సైలు, 12 మంది హెడ్ కానిస్టేబుళ్లతో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఈ కేసును లోతుగా దర్యాప్తు చేపట్టింది.హ్యూమన్ ట్రాఫికింగ్ గ్యాంగ్ కేసులో కీలక పురోగతి : దేశంలో సంచలన రేపిన హ్యూమన్ ట్రాఫికింగ్ గ్యాంగ్ కేసులో కీలక పురోగతి సాధించామని విశాఖ సీపీ రవిశంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కంబోడియా నుంచి విశాఖకి చెందిన 58 మందిని మేము భారత్ కి తీసుకు వచ్చామని వెల్లడించారు. ఇప్పటికే వారు ఢిల్లీకి వచ్చి ఉన్నారు. ఎన్.ఐ.ఎలో నాకున్న అనుభవంతో దర్యాప్తు వేగవంతం చేస్తున్నా. ఈ ముఠా వెనుక ఉన్న చైనా గ్యాంగ్‌ను పట్టుకుంటామని సీపీ తెలిపారు.

**ఇదీ జరిగింది** : గాజువాక ప్రాంతానికి చెందిన కన్సల్టెన్సీ ఏజెంట్ చుక్కా రాజేష్ (32) 2013 నుంచి 2019 వరకు గల్ఫ్ దేశాల్లో ఫైర్ సేఫ్టీ అండ్ ప్రికాషన్ మేనేజర్‌గా పనిచేశాడు. ఆ తరువాత విశాఖలోనే ఉంటూ గల్ఫ్ దేశాలకు ఫైర్ సేఫ్టీ ఉద్యోగాలకు మానవవనరులను సరఫరా చేసేవాడు. 2023 మార్చిలో కాంబోడియా నుంచి సంతోష్ అనే వ్యక్తి ఫోన్ చేసి, కాంబోడియాలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయడానికి 30 మందిని పంపాలని రాజేష్‌ను కోరాడు. ఆసక్తి చూపే వారి నుంచి ఫ్లైట్ టికెట్లు, వీసా, ఇతర ఖర్చుల కోసం రూ.1.5 లక్షల వంతున తీసుకోవాలని, అందులో కొంత కమిషన్‌గా ఇస్తామని ఆశ చూపాడు. రాజేష్ అందుకు అంగీకరించి సోషల్ మీడియా ద్వారా విదేశాల్లో డేటా ఎంట్రీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలు ఇచ్చాడు. నిజమని నమ్మిన 27 మంది నిరుద్యోగులు రూ.1.5 లక్షల వంతున కట్టారు. రాజేష్ వారిని కంబోడియా ఏజెంట్ సంతోష్‌కు అప్పగించాడు. ఇలా మూడు దఫాలుగా నిరుద్యోగులకు కాంబోడియాకు పంపించాడు. కొద్ది రోజులకు ఆర్య అనే పేరుతో ఒక మహిళ రాజేష్‌కు ఫోన్ చేసింది. సంతోష్ కంటే ఎక్కువ కమిషన్ ఇస్తానని తమకూ మానవవనరులను సరఫరా చేయాలని కోరింది. ఇలా రాజేష్ సంతోష్, ఆర్య, ఉమా మహేష్, హబీబ్ అనే ఏజెంట్ల ద్వారా 150 మంది నిరుద్యోగులను కంబోడియాకు పంపించాడు. ఒప్పందం అనంతరం వారిని కాంబోడియాలోనే ఈ ముఠా ఒక చీకటి గదిలో బంధించింది. ఫెడెక్స్, టాస్క్‌గేమ్స్, ట్రేడింగ్‌తో పాటు అనేక ఆన్‌లైన్ స్కాములు చేయాలని నిరుద్యోగులను బలవంతం చేసింది. ఈ స్కామ్స్ ఎలా చేయాలో వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చింది. అక్రమాలకు పాల్పడబోమని మొండికేసిన వారికి తిండి పెట్టకుండా చిత్ర హింసలకు గురి చేసింది. సైబర్ నేరాలు చేసిన వారికి వచ్చిన డబ్బులో ఒక శాతం కమిషన్‌గా ఇస్తూ 99 శాతం చైనా గ్యాంగ్ దోచుకునేది. అక్కడ ఉత్సాహంగా పనిచేసేందుకు అదే కాంపౌండ్‌లో పలు రకాల పబ్, క్యాసినో గేమ్స్, మద్యం, జూదంతో పాటు వ్యభిచారం వంటి సదుపాయాలను ఈ ముఠా కల్పించింది. అక్కడ సంపాదించిన డబ్బు అక్కడే ఖర్చు చేసేలా చేసేది.

**చైనా ముఠా చెరలో 5వేల మంది** : చైనా ముఠా చెరలో సుమారు 5 వేల మంది భారతీయులు ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే 150 మంది చైనా గ్యాంగ్ ఆధీనంలో ఉన్నట్లు గుర్తించారు. బాధితులు ఎక్కువగా శ్రీకాకుళం, విశాఖ, రాజమండ్రి, అనంతపురంతో పాటు తెలంగాణ, కోల్‌కత్తాకు చెందిన వారూ ఉన్నారు.

# గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలి

- డి డీలు కట్టిన డబ్బులు ప్రభుత్వం తిరిగి చెల్లిస్తానంటే గొల్ల కురుమలను మోసం చేసినట్లే
- గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్



**తొర్రూరు మే 24(వార్తా ప్రభ)**గత ప్రభుత్వంలోడీడీలు కట్టిన గొల్ల కురుమల అందరికీ యూనిట్ మొత్తం నగదు బదిలీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన, విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధికై ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత పంపిణీ కోసం లబ్ధిదారుల వద్ద డబ్బులు లేకున్నా గొర్రెల పంపిణీ జరుగుతుందని నమ్మకంతో అప్పులు తీసుకువచ్చి డీడీలు కట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికి గొర్రెల పంపిణీ చేయకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందనుకుంటే నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం సరికాదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా కాంగ్రెస్ పార్టీ గొల్ల కురుమల అందరికీ గొర్రెల పంపిణీ మూడు నెలలలో చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తూ, కట్టిన డిడి డబ్బులు తిరిగి వాపస్ ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికే రెండు సంవత్సరాలుగా వీడియో పెండింగ్లో ఉన్న, తెచ్చిన అప్పులకు మిక్కిలి కట్టడమే సరిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గొల్ల కురుమలు డిడి కట్టడం కోసం అప్పులు తీసుకువచ్చి డీడీలు కడితే తిరిగి డిడి కట్టిన డబ్బులు వాపసు ఇవ్వడం గొల్ల కురుమలను మోసం చేయడమే అవుతుందని, తిరిగి ఇవ్వడం మానుకొని గొల్ల కురుమ లబ్ధిదారులందరికీ యూనిట్ మొత్తం1,75,000 రూపాయలు లబ్ధిదారునికి నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల గత ప్రభుత్వం అవలంబించిన తీరుపై అనేకమార్లు కలెక్టరేట్ల ముట్టడి అసెంబ్లీ ముట్టడిలు చేసి కేసీఆర్ ప్రభుత్వ మెడలు వంచి ఒక విడత పంపిణీని చేయించుకున్నామని.. రెండో విడత లో డీడీలు కట్టిన ప్రతి గొల్ల కురుమ లబ్ధిదారులందరికీ నగదు బదిలీ చేయకపోతే ప్రస్తుత ప్రభుత్వంపై కూడా ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని ఈ సందర్భంగా వారుప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగం నాయకులు జిఎంపిఎస్ , జిల్లా నాయకులు జమ్మల శ్రీను, చేను రామకృష్ణ, సర్వీ నాగరాజు, మురళి, ఐలయ్య, వెంకన్న, చేరాలు, మహేందర్, సంతోష్, రాజు , వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కనకదుర్గమ్మ బంగారు పథకం నకు విరాళము అందజేత



**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆలయానికి బంగారు తాపడానికి డోనార్ సెల్ నందు ఎల్ బి నగర్, హైదరాబాద్ కు చెందిన మేరుగు గోపాల్ యాదవ్ రూ.1,01,116/-ల ను శ్రీ అమ్మవారి ఆలయం స్వర్ణ తాపడం పనుల నిమిత్తం ఆలయ ఈవో కె ఎస్ రామరావు ని కలిసి అందజేశారు.ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించగా, ఈవో అమ్మవారి ప్రసాదములు, శేష వస్త్రం మరియు చిత్రపటం అందజేశారు.

# రైతులకు 90శాతం సబ్సిడీతో విత్తన వేరుశనగ పంపిణీ చేయాలి

**కళ్యాణదుర్గం మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రైతులకు 90శాతం సబ్సిడీతో నాణ్యమైన వేరుశనగ విత్తనాలు ఇవ్వాలని, కందులు, పెసలు, అలసందలు, ఆముదం, జొన్న విత్తనాలను ఉచితంగా ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆద్వర్యంలో శుక్రవారం కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు శ్యామ్ రాయ్ కి వినతిపత్రం అందజేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ 2023 ఖరీఫ్ వర్షాభావం వల్ల పంటలు మొత్తంగా రైతులు నష్టపోయారు. వారిని ఆదుకోవాలని కోరారు.





# కేశినేని శివనాథ్ ను కలిసిన ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

**విజయవాడ పశ్చిమ :మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో కేశినేని శివనాథ్ ను ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్.బేగ్ తో కలిసి వచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ ఇక్బాల్ మీడియాతో మాట్లాడుతూ విజయవాడ ఎంపీగా కేశినేని శివనాథ్ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలవబోతున్నారనే సమాచారంతోనే వైసీపీ దాడులు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. అలాగే కౌంటింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మాట్లాడుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నరసింహాచౌదరి, జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం

**చేజర్ల మే 24 (వార్తాప్రభ)** మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరానికి గాను విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షల మొదటి రోజు శుక్రవారం ప్రారంభమయ్యాయి.మొదటి రోజు తెలుగు పరీక్షకు విద్యార్థులు హాజరయ్యారు.ప్రతిష్ట బందోబస్తు నడుమ ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సప్లమెంటరీ పరీక్షలు మొదలయ్యాయి.ప్రథమ సంవత్సరంలో సప్లమెంటరీకి పరీక్షలు రాసేందుకు 14 మంది విద్యార్థులు హాజరయ్యారు.అలాగే ద్వితీయ సంవత్సరానికి గాను 06 మంది విద్యార్థుల హాజరైనట్టు ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్ దుర్గారావు పేర్కొన్నారు.

# విశాఖ జిల్లా వ్యాప్తంగా 14 కేంద్రాల్లో డిప్యూటీ డీఈవో పరీక్ష

**- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్**

**విశాఖపట్నం మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో డిప్యూటీ డీఈవో పరీక్ష శనివారం విశాఖపట్నం జిల్లా వ్యాప్తంగా 14 కేంద్రాల్లో జరుగుతుందని, మొత్తం 4,498 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఉదయం 9.00 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతందని, పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం తన ఛాంబర్లో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షను నిర్వహించాలని చెప్పారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం వహించాలని, ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేందుకు పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని సమావేశంలో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి సూచించారు. సమావేశంలో ఎగ్జామినేషన్ సూపరింటెండెంట్ రవి, ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్లు, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వని కాలుష్యం నివారణకు రంగంలో దిగిన భవానిపురం ట్రాఫిక్ పోలీసులు

**ఆరు బుల్లెట్ మోటారు సైకిళ్లు స్వాధీనం**

**విజయవాడ పశ్చిమ మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిన్నా మొన్నటి వరకు రాజకీయ నాయకులు అండ చూసుకొని రెచ్చిపోయిన కుర్రకారు, ఆకతాయిల ఆగడాలకు ట్రాఫిక్ పోలీసులు చెక్ పెడుతున్నారు.సుమారు కిలోమీటర్లు దూరంగా వరకూ హెూరెత్తేలాగా ధ్వని కాలుష్యానికి పాల్పడుతూ బైక్ లని ఇష్టారాజ్యంగా నడిపారు. ఎన్నికల ప్రచారంలో కూడా అదే స్థాయిలో డి జే లు మార్మోగాయి.ఐతే అప్పటి వరకు సహనంగా ఉన్న ట్రాఫిక్ పోలీసులు ఇక రంగంలో దిగారు. ధ్వని కాలుష్యాన్ని సృష్టిస్తున్న బుల్లెట్ బైక్ లను,అలాంటి తరహాలో హెూరెత్తేలాగా వాహనాలు నడుపుతున్న యువకులను భావానిపురం ట్రాఫిక్ పోలీసులు నిలువరిస్తున్నారు. ఆ క్రమంలో భాగంగా చెవులు చిల్లులు పడేలా ధ్వని కాలుష్యం కలిగిస్తూ ప్రజలను భయాందళనలకు గురి చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తున్న 6 బుల్లెట్లను గొల్లపూడి వై జంక్షన్ వద్ద భావానిపురం ట్రాఫిక్ సిఐ బి వి రావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు కపుకాసి స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించారు. సైలెన్సర్ మార్చిన అనంతరం వాటిని సదరు యజమానులకు అప్పగించడం జరుగుతుందని భావానిపురం ట్రాఫిక్ సి ఐ.. బి వి రావు తెలిపారు.



# గ్రామాల్లో పోలీసుల కార్డెన్ సెర్చ్

**ధర్మవరం మే 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ధర్మవరం మండలంలోని ఓబులనాయన పల్లి లో ధర్మవరం రూరల్ ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని పలువురు అనుమానితుల ఇళ్లకు వెళ్లి అణువణువు వెతికారు.ఎన్నికల కౌంటింగ్ దగ్గర పడుతున్నసందర్భంలో గ్రామంలో రాజకీయ పార్టీ కార్యకర్తల మధ్య ఎటువంటి కక్షలు కార్పన్యాలు ఉండకూడదని కార్డెన్ సెర్చ్ నిర్వహించముఅని ఎస్ఐ నరేంద్ర సూచించారు.



# బెట్టింగ్ మాటలు నీటి మూటలేనా?




**ఎన్నికలకు ముందు ఆరు నెలల నుండి బెట్టింగులు పట్టుతామన్న బెట్టింగ్ దారులు కనుమరుగైపోవడం సర్వత్రా విస్మయాన్ని గురిచేస్తుంది అని పలుచోట్ల వినిపిస్తోంది.ఎన్నికల తేదీ నాడు బారులు తీరిన ఆడపడుచులు రాత్రి 10 గంటల వం-కు వారు వేసిన ఓట్లు సూపర్ సిక్స్ పథకాల పట్ల ఆకర్షితులైన వారని చెప్పిన వారే యూటర్న్ తీసుకొని వైసిపికి ఓటు చేశారని చిలక జోస్యం చెప్పటం విచిత్రంగా ఉన్నదని చెప్పాలి. వాస్తవానికి ఓటు వేసిన వాళ్ళు పురుషులైనా స్త్రీలైనా ఇంకా మరి ఎవరైనా ఎవరికి ఓటు వేసింది వేరే ఎవరికి చెప్పలేదు అనేది విశ్వసనీయ సమాచారం.**

(సర్వేశ్వర రావు)

**విస్సన్నపేట,మే 24 (వార్తాప్రభ) :** ఎన్నికలకు ముందు ఆరు నెలలుగా కొన్ని ప్రాంతాలలో టిడిపి గెలుపు తథ్యమని ప్రచారం చేయడమే కాకుండా ఒకటికి మూడు రేట్లు హెచ్చు పందాలు ఇస్తామని తిరిగిన పందాలు కట్టేవారు దొరకలేదని పుకార్లు షికార్లు చేశాయి. ఆరు నెలల నుండి రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని ప్రాణాంతకమైన బంధు అమ్ముతున్నారని ఇసుకాసురులు ఎక్కువమంది ఉన్నారని వారందరికీ అంతిమ ఘడియలు సమీపించాయని అమరావతి రాజధానిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యం అని చెప్పిన వారు మీడియా రంగం తో పాటు మంచి వక్తలు పలుచోట్ల తమ వాగ్ధాటిని వినిపించిన వారు కూడా ఉండటం అత్యధిక శాతం ప్రజానీకాన్ని టిడిపికి సైకిల్ గుర్తుపై ఓటు వేయడానికి సన్నద్ధులను చేసింది అని అనడంలో ఎలాంటి అనుమానం లేదు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా మన భూములు దోసుకుంటాడు వైయస్ జగన్ రెడ్డి అన్న విషయం కూడా భూమి ఉన్న వారి గుండెలలోకి బుల్లెట్ల దూసుకుపోయింది అని చెప్పాలి. వారు కూడా సైకిల్ గుర్తుకే ఓటు వేసి ఉంటారని చెప్పవచ్చు .చాప కింద నీరులా ఒకవైపు ఎన్ఆర్ఐల ఆర్థికంగా చితికిన పేద కుటుంబాలకు వైద్య ఖర్చు నిమిత్తం ఆర్థికచేయుత ,మరోవైపు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ ప్రచారాలు వీటన్నిటిని మించి షడ్రుచులు కలిగిన ఉచిత బస్సు సర్వీస్ పథకాలు, చదువుకునే ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ,పేదలకు మూడు సెంట్లు నివేశన స్థలం మంజూరు ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాపు ఈ బీసీ కార్పొరేషన్ల రుణాలు, ప్రతి సంవత్సరం రైతుకు 20,000 ఆర్థిక సహాయం, 18 సంవత్సరాలు దాటిన ప్రతి స్త్రీకు 1500 రూపాయలు, ప్రతి ఇంటికి త్రాగునీటి ఉచిత కుళాయి కనెక్షన్ పూర్ టు రిచ్ కార్యక్రమంలో భాగంగా పేదలను సంపన్నులను చేసే ప్రక్రియలో భాగంగా ఐదు సంవత్సరాలలో కనీస రెట్టింపు ఆదాయం, 20 లక్షల మంది యువతకు ఉపాధి ,నిరుద్యోగులకు యువగళం నిధి నుండి ప్రతినెల 3000 రూపాయలు నిరుద్యోగ భృతి వీటన్నిటితోపాటు వైయస్ జగన్మోహనరెడ్డి తమ కుటుంబానికి అన్యాయం చేశాడని పరోక్షంగా కూటమికి మద్దతు తెలుపుతూ జగన్ కు ఓటు వేయొద్దు అంటూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ తిరిగిన ఆడపడుచుల అవిశ్రాంత పోరాటం, కూటమి గా ఏర్పడిన జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చరిష్మా మరొకవైపు కేంద్ర ప్రభుత్వ ముఖ్య నాయకులు సైతం వైఎస్ జగన్మోహన రెడ్డి అవినీతికి పాల్పడ్డాడు అని బహిరంగసభలలో వెలిగెత్తి చాటిన ప్రసంగాలు ఎన్నికల ముందు విని కూడా వైసిపి పార్టీని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సపోర్టు చేసి ఓటు వేశారని నమ్మకంగా చెప్పినా కూడా మహిళలు వైసిపి వైపే ఉన్నారంటూ గెలిచేది వైఎస్ జగన్మోహన రెడ్డి అని విశాఖపట్నం రాజధానిగా సాగర తీరంలో సంధ్యా సమయంలో ప్రమాణ స్వీకార ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలకు జూన్ 9వ తేదీన సర్వం సిద్ధమంటూ ఒక వర్గం గవ్వల శాస్త్రం సంఖ్యాశాస్త్రం జాతకం ఫ్రీ పోల్స్ సర్వే పలు నమూనాలు సేకరించామని సైపాలజీలు యాగాలు చేశారని కొందరు మంత్రదండం చెప్పిందని మరికొందరు సోషల్ మీడియాలో యూట్యూబర్లు నిరంతరం తమ ప్రతిభను బయటకు తీసి కెమెరా ముందు ప్రదర్శించటం జరుగుతుంది.మరోవైపు కూటమి అనుకూల మీడియా నవరసాలతో మేళం మేళవించి నభూతో నభవిష్యతి అన్న చందంగా బంగారు పల్లెరాన్ని పథకాల ద్వారా అందించేందుకు మేనిఫెస్టోను కూటమి ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేయడం జరిగిన కూడా అఖిలాంధ్ర తెలుగింటి ఆడపడుచులు టిడిపికి బ్రహ్మరథం పట్టారని వార్ వన్ సైడ్ అని టిడిపిదే ఘనవిజయమని ఘంటా పదంగా కూటమి నాయకులు ఎందుకు చెప్పలేకపోతున్నారని కూరగాయల మార్కెట్ కి వెళితే పుచ్చు వంకాయలు ఎవరు కొనరని అదేవిధంగా పండిన దొండకాయలు కూడా ఎవరూ తీసుకోరని మరి అలాంటప్పుడు ప్రతి ఒక్క కుటుంబానికి బంగారు భవిష్యత్తును చూపుతున్న టిడిపి మేనిఫెస్టోను కాదని వైసీపీ పార్టీకి మించి సైకిల్ గుర్తుకే ఓటు వేసి తమ ఆశీస్సులను ఆంధ్ర ఓటర్ దేవుళ్ళు అందించారని ఎందుకు చెప్పలేకపోతున్నారని కార్యకర్తలలో అభిమానులలో మనో ధైర్యాన్ని పుష్కలంగా నింపవలసిన నేతలు ఎందుకు మౌనంగా ఉంటున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# ఎన్నికల కౌంటింగ్‌కు సీఎస్ జవహర్ రెడ్డిని పక్కన పెట్టాలి: దేవినేని ఉమ



**వెలగపూడి, మే 24 (వార్తాప్రభ) :** ఏపీ ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, ఏపీ సీఎస్ జవహర్ రెడ్డిపై ఎన్నికల సంఘానికి తెలుగుదేశం పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనాను టీడీపీ నేతలు వర్ల రామయ్య , దేవినేని ఉమామహేశ్వరరావు, పల్లె రఘునాథరెడ్డి శుక్రవారం కలిశారు. ఈ మేరకు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. అలా చేస్తే పిన్నెల్లికి బెయిల్ వచ్చేది కాదు: ఎన్నికల కౌంటింగ్‌కు సీఎస్ జవహర్ రెడ్డిని పక్కన పెట్టాలని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ అధికారులతో కౌంటింగ్ నిర్వహించాలని కోరారు. ఎన్ని టేబుళ్లలో కౌంటింగ్ చేస్తున్నారని సీఈఓ ఎంకే మీనాను అడిగామని చెప్పుకొచ్చారు మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దౌర్జన్యం చేసిన పోలింగ్ సెంటర్‌లో టీడీపీ ఏజంట్ శేషగిరి రావును బెదిరించాడన్నారు. శేషగిరిరావు బయటకు రాగానే పిన్నెల్లి, అతని అనుచరులు తల పగులగొట్టారని ధ్వజమెత్తారు. పోలీసులు సకాలంలో కేసులు పెట్టి ఉంటే పిన్నెల్లికి బెయిల్ వచ్చేది కాదని దేవినేని ఉమ అన్నారు.

**ఏజెంట్లను వైసీపీ నేతలు బెదిరించారు: పల్లె రఘునాధరెడ్డి**

నల్లమాడలో తమ ఏజెంట్లను వైసీపీ నేతలు బెదిరించారని మాజీ మంత్రి పల్లె రఘునాధరెడ్డి చెప్పారు. శ్రీధర్ రెడ్డి ప్రోద్బలంతో తమ వాహనాలపై దాడులు చేశారని మండిపడ్డారు. ఈ విషయాలు సీఈఓ ఎంకే మీనా దృష్టికి తీసుకెళ్లామని పల్లె రఘునాధరెడ్డి అన్నారు.

**పోలీసులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి : టీడీపీ నేతలు**

పోలీసుల సమస్యలను పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మహ్మద్ ఇక్బాల్, ఎం.ఎస్ బేగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు టీడీపీ నేతలు వినతి పత్రం అందజేశారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీసులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. జూన్-4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న తరుణంలో పోలీసులకు తగిన బాధ్యతలు అప్పగించాలని కోరారు. ఎలక్షన్ డ్యూటీలో ఉన్న పోలీసులకు అలవెన్స్‌లు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. బందోబస్త్‌లో పాల్గొంటున్న పోలీసులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని టీడీపీ నేతలు పేర్కొన్నారు.

## యుద్ధప్రాతిపదికన పైపులైన్ మరమ్మతు పనులు

- 27 వరకు నీటి సరఫరాకు అంతరాయం
- 12 ట్యాంకర్లు ద్వారా రోజూ 69 ట్రిప్పుల నీటి సరఫరా
- కార్పొరేషన్ కమిషనర్ జె.వెంకటరావు




**కాకినాడ,మే 24 (వార్తాప్రభ) :** కాకినాడ అచ్చంపేట%-%ఉండూరు సమీపంలో పైపులైన్ మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన పైపులైన్ మరమ్మతు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామర్లకోట నుంచి శశికాంత్‌నగర్ ఫిల్టరేషన్‌ప్లాంట్‌కు వెళ్ళే ముడినీటి సరఫరా పైపులైన్‌కు లీకేజీలు ఏర్పడ్డాయన్నారు. వీటిని అరికట్టేందుకు ఈ నెల 23,24,25 తేదీలలో 1 నుంచి 13వ డివిజన్ వరకు అంటే.. శశికాంత్‌నగర్, శ్రీవిద్యకాలనీ, భాస్కర్‌నగర్, దుమ్ములపేట, సాంబమూర్తినగర్, ఏఎంజీ స్కూల్, శ్రీనివాస బ్యాంక్‌కాలనీ, గైగోలుపాడు ప్రాంతాలకు నీటి సరఫరాను నిలిపివేసి మరమ్మతులను చేపట్టామన్నారు. అయితే శుక్రవారం కురిసిన భారీవర్షం కారణంగా పైపులైన్ మరమ్మతు పనులకు అంతరాయం కలిగిందని, ఈ నెల 26,27 తేదీలలో కూడా ఆయా ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదన్నారు.

**ట్యాంకర్ల ద్వారా సరఫరా:** 1 నుంచి 13వ డివిజన్ వరకు ఉన్న ప్రాంతాల్లో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందిపడకుండా ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందిస్తున్నామన్నారు. నగరపాలక సంస్థకు చెందిన ఆరు ట్యాంకర్లతోపాటు మరో ఆరు అద్దె ట్యాంకర్లను కూడా రప్పించామన్నారు. వీటి ద్వారా గురు, శుక్రవారాలలో 69 ట్రిప్పులు చొప్పున ప్రజలకు నీరు అందించామన్నారు. ఎక్కడైనా మంచినీరు సమస్య ఎదురైతే మొబైల్ నెంబర్లు 9849906507, 9959799138, 9676770461, 9848471415 నెంబర్లను సంప్రదివచ్చునని కమిషనర్ సూచించారు. ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ఏపీ ఎన్నికల ఫలితం పై ఢిల్లీ బీజేపీ ఫుల్ క్లారిటీ - గెలుపు వారిదే..!!




**విజయవాడ, మే 24 (వార్తాప్రభ) :** ఏపీలో అధికారం దక్కేదెవరికి. ఇప్పుడు రాజకీయంగా ప్రతీ చోట జరుగుతున్న చర్చ ఇది. ఎవరి అంచనాల్లో వారు నిమగ్నయ్యారు. టీడీపీ, వైసీపీ గెలుపు పైన ధీమాతో ఉన్నాయి. గెలుపు తమదేనని ఆ పార్టీల నేత లు విశ్వాసంతో ఉన్నారు. జగన్ ఏకంగా 2019 కంటే ఎక్కువ సీట్లు గెలుస్తామంటూ వ్యాఖ్యానించారు. ఈ సమయంలోనే బీజేపీ ఢిల్లీ నాయకత్వం ఏపీలో పోలింగ్ సరళి..అంచనాల పైన నివేదికలు తెప్పించింది. ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరికి దక్కుతుందనే దాని పైన పూర్తి స్పష్టతకు వచ్చింది. విజయం ఎవరిది : ఏపీలో బీజేపీ కూటమిలో భాగంగా టీడీపీ, జనసేనతో జత కట్టింది. వైసీపీకి వ్యతిరేకంగా పోరాటంలో భాగస్వామ్యం తీసుకుంది. ఏపీలో పది అసెంబ్లీ, ఆరు ఎంపీ స్థానాల్లో పోటీ చేసింది. ప్రధాని మోదీ, అమిత్ షా తో సహా బీజేపీ ముఖ్యులు ఏపీలో ప్రచారం చేసారు. ప్రదాని మోదీ రెండు విడతలుగా చేసిన ప్రచారం తరువాత కూటమికి అనుకూల ఫలితాలు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం చేసారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఏపీలో మొదలవుతుందని చెప్పుకొచ్చారు. ఏపీలో ఎన్నికల తరువాత పోలింగ్ సరళి పైన ఢిల్లీ నుంచి బీజేపీ ముఖ్య నేతలు పలు మార్గాల్లో సమాచారం సేకరించారు. ప్రత్యేకంగా గ్రామీణ, మహిళా ఓటర్ల నాడి గురించి అడిగి తెలుసుకున్నారు. రీజియన్ల వారీ లెక్కలు : గతం కంటే పోలింగ్ శాతం పెరగటం ఎవరికి అనుకూలమనే కోణంలో ఆరా తీసినట్లు సమాచారం. కేంద్ర ఇంటలిజెన్స్ తో పాటుగా మూడు సర్వే సంస్థల నుంచి బీజేపీ నాయకత్వానికి ఏపీ ఎన్నికల సరళి పైన తాజాగా నివేదికలు అందాయి. అదే విధంగా బీజేపీ కేంద్ర నాయకత్వంతో సత్సంబంధాలు ఉన్న ఏపీకి చెందిన ఒక ముఖ్య నేత సైతం ప్రత్యేకంగా సర్వే అంచనాలను పార్టీకి అందించారు. గతంలో ఆయన పలు సర్వేలు వెల్లడించిన అనుభవం ఉంది. సెఫాలజిస్ట్ గా గుర్తింపు ఉన్న నేత కావటంతో ఆయన చేసిన విశ్లేషణ పార్టీలో చర్చకు కారణమైంది. ఆ నేత ఏపీలో మూడు రీజియన్ల వారీగా ఓటింగ్ సరళి..ఏ పార్టీకి ఎక్కడ అనుకూలంగా పోలింగ్ జరిగిందనే లెక్కలు ఇచ్చినట్లు సమాచారం. ఆ పార్టీదే విజయం : అందులో భాగంగా వైసీపీ, టీడీపీ పోటా పోటీగా నిలిచిన స్థానాల గురించి విశ్లేషించారని తెలుస్తోంది. ఏపీలో మూడు పార్టీల మధ్య ఓట్ల బదిలీ అనకున్న స్థాయిలో జరగేలదని నివేదించినట్లు సమాచారం. ఇక, రాయలసీమలో మూడు జిల్లాల్లో ఒక పార్టీకి ఏకపక్షంగా ఓటింగ్ జరిగిందని..మరో జిల్లాలో రెండు ప్రధాన పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోలింగ్ జరిగిందని చెప్పినట్లు తెలుస్తోంది. గోదావరి జిల్లాల్లో బీజేపీ కి చెందిన ఆ నేత ఇచ్చిన నివేదికతో పార్టీ నాయకత్వం సైతం ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. మొత్తంగా ఏపీలో ఒక ప్రధాన పార్టీకి 55 శాతం వరకు ఓటింగ్ అంచనాలు కనిపించినా... పోలింగ్ లెక్కలు పరిశీలించిన తరువాత 52 శాతం మేర ఓటింగ్ దక్కినట్లు తేల్చారని విశ్వసనీయ సమాచారం. ఆ పార్టీ మెజార్టీ సీట్లతో అధికారంలోకి వస్తుందని నివేదిక ఇచ్చారని పార్టీ నేతలు చెబుతున్నారు.

# 6 గంటలు కంటే తక్కువ నిద్రిస్తున్నారా..? తస్మాత్ జాగ్రత్త





వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు


రోజుకు మీరు ఎన్ని గంటలు నిద్రపోతున్నారు? పగలు ఎన్ని గంటలు? రాత్రి ఎన్ని గంటలు? కనీసం ఆరు గంటలైన నిద్రపోతున్నారా? లేదంటే.. మీ హెల్త్ డేంజర్ జోన్ లో ఉన్నట్టే. అవును. ఇది నిజమేనని ఓ అధ్యయనం వెల్లడించింది. నిద్ర తక్కువ పోవడం వల్ల కలిగే నష్టాలు: అలసట: నిద్ర తక్కువగా పోవడం వల్ల శరీరం అలసిపోతుంది, శక్తి లేకపోవడం, ఏకాగ్రత మందగించడం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. బరువు పెరగడం: నిద్ర తక్కువగా పోవడం వల్ల శరీరంలోని హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది, దీని వల్ల బరువు పెరగడం, జీవక్రియ మందగించడం వంటి సమస్యలు వస్తాయి. రోగనిరోధక శక్తి తగ్గడం: నిద్ర తక్కువగా పోవడం వల్ల శరీరంలోని రోగనిరోధక శక్తి తగ్గుతుంది, దీని వల్ల జలుబు, ఫ్లూ వంటి అంటువ్యాధులు సులభంగా సోకే అవకాశం ఉంది. గుండె జబ్బులు: నిద్ర తక్కువగా పోవడం వల్ల గుండె జబ్బుల వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మధుమేహం: నిద్ర తక్కువగా పోవడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక రక్తపోటు: నిద్ర తక్కువగా పోవడం వల్ల అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. పుట్టుకతో వచ్చే లోపాలు: గర్భిణీ స్త్రీలు నిద్ర తక్కువగా పోతే పుట్టుకతో వచ్చే లోపాలు కలిగిన పిల్లలను కనడానికి అవకాశం ఉంది. మానసిక నష్టాలు: ఆందోళన: నిద్ర తక్కువగా పోవడం వల్ల ఆందోళన, ఒత్తిడి పెరుగుతాయి. విచారం: నిద్ర తక్కువగా పోవడం వల్ల విచారం, నిరాశ వంటి మానసిక సమస్యలు వస్తాయి. జ్ఞాపకశక్తి లోపం: నిద్ర తక్కువగా పోవడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతాయి. నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది: నిద్ర తక్కువగా పోవడం వల్ల సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. మానసిక స్థితి మార్పులు: నిద్ర తక్కువగా పోవడం వల్ల మానసిక స్థితిలో మార్పులు రావచ్చు, కోపం, చిరాకు పెరగడం వంటివి జరుగుతాయి. సామాజిక నష్టాలు: పనితీరు తగ్గడం: నిద్ర తక్కువగా పోవడం వల్ల పనితీరు దెబ్బతింటుంది, పొరపాట్లు చేసే అవకాశం పెరుగుతుంది. ప్రమాదాలు: నిద్ర తక్కువగా పోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం పెరుగుతుంది, ముఖ్యంగా వాహన ప్రమాదాలు. సంబంధాలు దెబ్బతినడం: నిద్ర తక్కువగా పోవడం వల్ల చిరాకు, కోపం పెరగుతాయి. నిద్ర తక్కువగా పోవడం వల్ల కలిగే నష్టాలను నివారించడానికి చిట్కాలు: ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోయి, ఒకే సమయానికి లేవడానికి ప్రయత్నించండి. పడుకోవడానికి ముందు కనీసం ఒక గంట ముందుగా ఎలక్ట్రానిక్ పరికరాలను ఆపివేయండి.పడుకోవడానికి ముందు కాఫీ, ఆల్కహాల్ వంటి ఉద్దీపకాలను తీసుకోవడం మానుకోండి. నిద్రపోయే గది చీకటిగా, నిశ్శబ్దంగా, చల్లగా ఉండేలా చూసుకోండి.

# చంద్రబాబును చూస్తుంటే జాలి వేస్తుంది.. పాపం..! - ఎంపి విజయసాయిరెడ్డి




**విజయవాడ, మే 24 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు పోలింగ్‌కు ముగిసింది. ఇక, జూన్ 4వ తేదీన తుది ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. కాగా, సర్వేలన్నీ మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే ఘన విజయం సాధించబోతుందని ఎంపీ విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిపై విజయసాయిరెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా ట్విట్టర్ వేదికగా 'చంద్రబాబు.. పోయినసారి 23 మంది మా పార్టీ ఎమ్మెల్యేలను కొన్నావు.. 2019 ఎన్నికలలో మీకు వచ్చింది 23 స్థానాలే.. ఈసారి మా వాళ్ళను నలుగురిను ( కోటంరెడ్డి, ఆనం, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉండవల్లి (శ్రీదేవి) కొన్నావు.. జూన్ 4వ తేదీన కౌంటింగ్ జరగబోతుంది.. ఈసారి ఎన్ని సీట్లకు పరిమితం కాబోతున్నావో ఈపాటికే నీకు అర్థమై ఉంటుంది కదా చంద్రబాబూ?.. ఈ లెక్కన నువ్వు నాలుగు స్థానాలకే పరిమితం కాబోతున్నావని తెలిసి.. నీ మీద జాలేస్తోంది అని విజయసాయిరెడ్డి వ్యాఖ్యనించారు.

# రైతులను కాంగ్రెస్ సర్కార్ దగా చేసింది - కేటీఆర్



**నల్గొండ,మే 24 (వార్తాప్రభ) :** రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) తీవ్ర విమ ర్శలు చేశారు. శుక్రవారం నకిరేకల్‌లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నకిరేకల్‌కు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. రుణ మాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులను దగా చేశాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 2,683 రూపాయల మద్దతు ధర ఇస్తామని ప్రకటన చేశారు. సన్న వడ్లకు మాత్రమే ఇస్తానని చెప్పి మోసం చేస్తున్నారని వివరించారు. వడ్ల విషయంలోనే కాదు ప్రతీ అంశంలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ గుర్తుచేశారు. కరెంట్ విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. తమ హయాంలో కరెంటు సమస్య ఎలా ఉండెదో గుర్తుచేసుకోవాలని సూచించారు. ఇప్పుడు కరెంట్ కష్టాలతో రైతులకు ఇబ్బందికర పరిస్థితులు వస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అని ఊదరగొట్టారు. అందులో ఇప్పటివరకు ఒక్కటే అమలు చేశారని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒక్క నోటిఫికేషన్ రాలేదని కేటీఆర్ విమర్శించారు. నోటిఫికేషన్ రాలేదు.. గాడిద గుడ్డు వచ్చిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం హయాంలో మంజూరైన 30 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని గొప్పలు చెప్పుకుంటుదని విరుచుకుపడ్డారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ నేతల సయోధ్య ఉండదని.. ఇక్కడ ఆ పార్టీ నేతల ఎవరి విధానాలు వారివే ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు.

# బరువు తగ్గాలనుకునేవారు ఉదయాన్నే ఇవి తాగండి



చియా విత్తనాలు ఆరోగ్యానికి ఎంతో మంచివి. ఇవి తీసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ఇవి పుదీనా కుటుంబానికి చెందిన సాల్వియా హిస్పానికమ్ నుంచి వస్తాయి. ముదురు నలుపు రంగులో ఉండే ఈ విత్తనాల్లో ప్రొటీన్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. చాలామంది చియా విత్తనాలను తమ రోజువారీ ఆహారంలో భాగంగా వాడుతుంటారు. సలాడ్‌లు, స్మూతీలు, మిల్క్‌షేక్‌లు, ఐస్‌క్రీమ్‌లు, బ్రేక్‌ఫాస్ట్‌లలో అధికంగా వీటిని వాడతారు. చియా గింజల నుంచి ప్రయోజనాలను పొందాలనుకుంటే.. చియా సీడ్ నీటిని తాగాలి. ఈ నీటిని తాగితే శరీర బరువు తగ్గడానికి అద్భుతంగా పనిచేస్తుంది. వీటిల్లో ఉండే ప్రొటీన్లు చాలా సమయంపాటు కడుపును నిండుగా ఉంచుతాయి. ఎక్కువ ఆకలి కాకుండా చేస్తుంది. శరీరంలో జీవక్రియను అద్భుతంగా పెంచుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చియా గింజల్లో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది. ఆరోగ్యకరమైన ప్రేగు, జీర్ణవ్యవస్థను నిర్వహించడంలో చియా గింజల పాత్ర వెలకట్టలేనిది. ఆహారం సరిగ్గా జీర్ణమైతేనే శరీరానికి శక్తి అందుతుంది. ఇది అదనపు కేలరీలను బర్న్ చేయడంలో కూడా తోడ్పడుతుంది. ఖనిజాలు, విటమిన్లు కూడా చియా విత్తనాలలో ఎక్కువ సంఖ్యలో ఉంటాయి. ఇనుము, కాల్షియం, విటమిన్ బి, మాంగనీస్, మెగ్నీషియం, జింక్, ఫాస్పరస్, ఫోలేట్ అధికంగా ఉంటాయి. చియా విత్తనాలను తినాలంటే సులభమైన మార్గం ఒకటి ఉంది. ఒక గ్లాసు చియా గింజల నీటిని తయారు చేయాలంటే ఒక టీస్పూన్ చియా గింజలను గ్లాసు నీటిలో కనీసం అరగంట సేపు నానబెట్టాలి. తర్వాత వీటిని వడబోసి తాగాలి. వీటి రుచి నచ్చకపోతే అందులో నారింజ రసం, నల్ల మిరియాలు, నిమ్మరసం, తేనె కలిపి తీసుకోవచ్చు. ఉదయం పూట తీసుకుంటే చాలా మంచిది. పరగడుపున తీసుకోవడంద్వారా సులువుగా బరువు తగ్గుతారు.

# వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

- తుపానుకు 'రేమాల్'గా నామకరణం
- ఆంధ్రప్రదేశ్‌పై 'రేమాల్' తుపాను ప్రభావం ఉండదు
- మత్స్యకారులెవరూ వేటకు వెళ్లొద్దు
- విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం కీలక ప్రకటన




**విశాఖపట్నం,మే 24 (వార్తాప్రభ) :** ఎండలు మండిపోతున్న వేళ విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం చల్లటి కబురు చెప్పింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది క్రమంగా బలపడి తీవ్రవాయుగుండంగా ఆ తర్వాత తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఇది ఈశాన్య దిశగా పయనిస్తుందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం పేర్కొంది. ఇది క్రమంగా బలపడి తుపానుగా ఈనెల 26వ తేదీ రాత్రికి బర్మా సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ తుపాను ప్రభావంతో ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో పలుచోట్ల సాధారణం నుంచి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఈ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్ మీద పెద్దగా ఉండదని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం పేర్కొంది. కాగా ప్రస్తుతం ఉత్తర కోస్తా జిల్లాల్లో అక్కడక్కడా చెదురు మదురుగా ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో మిగతా జిల్లాలలో ఎండల తీవ్రత కొనసాగుతోందని, రెండు రోజుల తర్వాత పొడిగాలుల తీవ్రత కూడా ఉంటుందని హెచ్చరించింది. ప్రస్తుతం అన్ని పోర్టులకు ఒకటో నెంబర్ హెచ్చరిక కొనసాగుతోందని, మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారిణి సునంద వెల్లడించారు.

**ఆంధ్రప్రదేశ్‌పై 'రేమాల్' తుపాను ప్రభావం ఉండదు :** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం 24 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని విశాఖ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తుపానుకు 'రేమాల్'గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. అది ఈశాన్య దిశగా కదిలి బంగ్లాదేశ్ వద్ద 27వ తేదీ అర్ధరాత్రి దాటాక తీరం దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒడిశా, బంగాల్, బంగ్లాదేశ్‌పై తుపాను ప్రభావం ఉంటుందని తెలిపారు. మధ్య బంగాళాఖాతంలో సముద్రం ఆటుపోట్లకు గురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో మత్స్యకారులెవరూ వేటకు వెళ్లొద్దని సూచించారు. అన్ని పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు విశాఖ వాతావరణశాఖ అధికారి డాక్టర్ సునంద తెలిపారు. తుపాను ప్రభావం రాష్ట్రంపై ఉండదని, అత్యధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని వివరించారు. తుపాను ప్రభావంతో రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. నైరుతి రుతుపవనాలు శ్రీలంక వరకు విస్తరించాయని వెల్లడించింది.

# ఏపీ: ఈఏపీసెట్ 2024 ఆన్సర్ 'కీ' విడుదల..

- అభ్యంతరాలకు ఈనెల 26వరకు అవకాశం
- ఇంటర్ మార్కులకు 25శాతం వెయిటేజీ
- త్వరలోనే ఫలితాలు..




**అమరావతి,మే 24 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ 2024 ఎంట్రన్స్ పరీక్షలు గురువారంతో ముగిశాయి. ఈ పరీక్షలకు మొత్తం 93.47శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంజనీరింగ్, బైపీసీ విభాగం పరీక్షలకు కలిపి మొత్తం 3,62,851మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,39,139 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇంజినీరింగ్‌కు స్ట్రీమ్‌కు సంబంధించి 2,74,213 మందికి గాను 2,58,373 అంటే 94.22 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు. బైపీసీ స్ట్రీమ్‌కు 88,638 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా.. వారిలో 80,766 అంటే 91.12 శాతం మంది పరీక్షలు రాశారు. ఇక నేడు బైపీసీ విభాగం పరీక్షలకు సంబంధించిన ప్రైమరీ ఆన్సర్ 'కీ', రెస్పాన్స్ షీట్లను వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచారు. ప్రైమరీ 'కీ' పై ఈనెల 25 ఉదయం 10 గంటలలోపు ఆన్‌లైన్‌లో అభ్యంతరాలను లేవనెత్తేందుకు అవకాశం కల్పించారు. ఇక ఇంజనీరింగ్ స్ట్రీమ్ ప్రైమరీ ఆన్సర్ 'కీ', రెస్పాన్స్ షీట్లను కూడా అందుబాటులో ఉంచారు. ఇంజనీరింగ్ ఆన్సర్ 'కీ' పై మే 26 ఉదయం 10 గంటలలోపు అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం కల్పించారు. ఏపీ ఈఏపీసెట్‌లో ఇంటర్మీడియట్ మార్కులకు 25శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు. ఇందుకు గానూ ఇతర విద్యార్థులు తమ మార్కులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇతర సందేహాలు, వివరణలకు 0884-2359599, 2342499 నంబర్ల ద్వారా ఫోన్‌లో సంప్రదించాలని ఈఏపీసెట్ కన్వీనర్ సూచించారు. కాగా ఏపీ ఈఏపీసెట్ 2024 పరీక్షలు బైపీసీ విద్యార్థులకు 16, 17తేదీల్లో నాలుగు విడతలుగా జరుగగా ఎంపీసీ వారికి 18 నుంచి 23 వరకు తొమ్మిది విడతల్లో నిర్వహించారు. త్వరలో తుది ఆన్సర్ కీ తో పాటు ఫలితాలను కూడా విడుదలవుతాయి.

# ఎన్టీఆర్‌ను ఘోరంగా అవమానించిన జాన్వీ కపూర్





వార్తాప్రభ సినిమా..

అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వక ముందు నుంచే ఈ అమ్మడు విపరీతమైన పాపులారిటీని సొంతం చేసుకుంది. జాన్వీ కపూర్‌ను స్టార్ హీరోయిన్‌గా చూడాలని శ్రీదేవి కలలు కన్నారు. కాని ఆ కోరిక తీరకుండానే ప్రమాదవశాత్తు ఆమె మరణించారు. జాన్వీ కపూర్ హిందీలో 2018లో వచ్చిన ధడక్ సినిమా ద్వారా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత చాలా సినిమాల్లో నటించినప్పటికీ అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయాలు సాధించలేదు. అయినప్పటికీ జాన్వీ కపూర్ క్రేజ్ ఏమాత్రం చెక్కు చెదరలేదు. పైగా ఆమె ఫాలోయింగ్ గతంలో కంటే ఇప్పుడు మరింత పెరిగింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే జాన్వీ కపూర్.. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫోటోలను అభిమానుల కోసం షేర్ చేస్తుంటుంద ఎప్పటికప్పుడు హాట్ లుక్స్ షేర్ చేస్తూ కుర్రాళ్లకు పిచ్చెక్కిస్తుంది. చీర కట్టిన, స్కార్ట్ వేసిన ఎందులో అయిన సరే జాన్వీ అందమే వేరు అన్నట్టుగా ఉంటుంది. దివంగత శ్రీదేవి కూతురిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన జాన్వీ.. అతి తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేక అభిమానులను సొంతం చేసుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను అలరిస్తోంది. ఇక ఈ ఏడాదే తెలుగులో కూడా ఎంట్రీ ఇవ్వబోతుంది. ఎన్టీఆర్ దేవర సినిమాతో జాన్వీ కపూర్ తెలుగు ఇండస్ట్రీకి పరిచియమవుతోంది. ఇదిలా ఉంటే జాన్వీ చేసిన పని ఇప్పుడు తెలుగు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అల్లు అర్జున్ నటిస్తోన్న పుష్ప-2 సినిమా సాంగ్ ప్రోమోకు మాత్రం జాన్వీ లైక్ కొట్టింది. ఇదే సమయంలో ఎన్టీఆర్ దేవర సినిమా నుంచి తొలి సాంగ్ ఇటీవలే విడుదలైంది. ఈ సాంగ్‌పై జాన్వీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు.దీనిపై నెటిజన్లు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. అల్లు అర్జున్ పాటకు లైక్ కొట్టి ఎన్టీఆర్‌ను అవమానించిందని.. సొంతం సినిమా కంటే మరో హీరో సినిమాపై అంత ఇంట్రెస్ట్ ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

# బన్నీ ఎప్పుడూ సినిమా గురించే ఆలోచించేవాడు: 'లవ్ మీ' ఈవెంటులో దిల్ రాజు



దిల్ రాజు బ్యానర్లో .. ఆశిష్ - వైష్ణవీ చైతన్య జంటగా 'లవ్ మీ' సినిమా రూపొందింది. దెయ్యాన్ని ప్రేమిస్తే .. దెయ్యంతో రొమాన్స్ కి ట్రై చేస్తే .. అనే ఒక చిత్రమైన కాన్సెప్ట్ తో ఈ సినిమా నిర్మితమైంది. అందువలన ఈ సినిమా అప్ డేట్స్ ఎప్పటికప్పుడు అందరిలో ఆసక్తిని పెంచుతూ వెళ్లాయి. రేపే ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కొంతసేపటి క్రితం ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంటును నిర్వహించారు. ఈ స్టేజ్ పై దిల్ రాజు మాట్లాడుతూ .. "ఈ సినిమా నిర్మాతలుగా హర్షిత్ - హన్సిత .. హీరోగా ఆశిష్ వీళ్లెవరూ ఏదో మేము ఉన్నాం కదా అని చెప్పి ఇండస్ట్రీలోకి రాలేదు. ముగ్గురూ కూడా చాలా ప్యాషన్ తో ఈ రంగంలోకి అడుగుపెట్టారు .. అందుకోసం ఎంతో కసరత్తు చేశారు. ఆశిష్ ఒక హీరోగా తనని తాను నిరూపించుకోవడం కోసం, ఐదేళ్ల పాటు శిక్షణ తీసుకున్నాడు. ఇంకా వాళ్లు ఎంతో కష్టపడవలసి ఉంటుంది" అని అన్నారు. "బన్నీని నేను చాలా దగ్గర నుంచి చూశాను. సినిమా తప్ప ఆయనకి మరో ఆలోచన ఉండేది కాదు. అలాగే ఆశిష్ కూడా 24 గంటలూ సినిమాను గురించి మాత్రమే ఆలోచించాలి. ఒక సినిమా ఒప్పుకున్న దగ్గర నుంచి అది రిలీజ్ అయ్యేవరకూ పూర్తి ఫోకస్ పెట్టవలసి ఉంటుంది. కాన్ఫిడెన్స్ లెవెల్స్ తగ్గకుండా ప్రేక్షకుల మనసులు గెలుచుకోవడమే పనిగా పెట్టుకోవాలి" అంటూ ఆశిష్ ను ఉద్దేశించి మాట్లాడారు.

# అప్పుడు నా కళ్ళెంట నీళ్లొచ్చాయ్: సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు



కోట శ్రీనివాసరావు .. దశాబ్దాల పాటు తనదైన విలనిజాన్ని తెరపై పరుగులు తీయించినవారాయన. అలాంటి కోట శ్రీనివాసరావు, కొంత కాలంగా అనారోగ్య కారణాల వలన సినిమాలకి దూరంగా ఉంటున్నారు. తాజాగా ఒక యూ ట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్యూలో ఆయన తన కెరియర్ కి సంబంధించిన అనేక అంశాలను అభిమానులతో పంచుకున్నారు. "ఒకసారి నేను బాపు గారి సినిమాలో చేస్తున్నాను .. ఆ పక్కనే రమణగారు ఉన్నారు. నేను డైలాగ్ చెప్పలేకపోతున్నాను. నేను ఇబ్బందిపడుతుండటం చూసిన రమణగారు నన్ను పిలిచారు. నాతో పాటువచ్చి బాపుగారు కూడా అక్కడ కూర్చున్నారు. 'ఈ బాపుగారు .. నేను .. నీ ఫ్యాన్సయ్యా ' అని రమణగారు అన్నారు. ఆ మాటకి నాకు ఒక్క సారిగా కళ్లవెంట నీళ్లు వచ్చాయి. ఆ తరువాత 'పద్మశ్రీ' వచ్చినంత ఆనందమేసింది" అని అన్నారు. ఆ తరువాత బాపు - రమణ గారి గురించి ఒక సందర్భంలో నన్ను మాట్లాడమంటే ఏం మాట్లాడను? తెలుగు చూడాలంటే బాపు .. తెలుగు వినాలంటే రమణగారు అని అన్నాను. ఎవరైనా .. ఎప్పుడైనా .. ఎక్కడైనా .. ఏ వయసులో ఉన్నవారైనా చెప్పుకుని నవ్వుకునేలా ఉండేది హాస్యం. ఒకప్పుడున్నది హాస్యం .. ఇప్పుడున్నది కామెడీ. ఆనాటి హాస్యం తల్లిపాలలాంటిది .. ఇప్పుడున్న కామెడీ డబ్బాపాలవంటిది" అని చెప్పారు.

# ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన కరుణా పీఠంలో వృద్ధులకు సేవా కార్యక్రమాలు



**గుడివాడ,మే 24 (వార్తాప్రభ) :**ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యాన కపుల్ లైఫ్ పెట్రన్ మెరుగమాల శోభనాద్రి రమాదేవి గార్ల కుమార్తె లీలాప్రియ అల్లుడు శ్రవణ్ దంపతుల 10వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా.. వారీ వితరణ తో స్థానిక కరుణ పీఠం ఆశ్రమ వృద్ధులకు నెలవారీ పచారి సరకులు, బియ్యం, కూరగాయలు, పండ్లు పంపిణి చేసి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు యిచ్చి తదుపరి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వర వెంకటేశ్వర రావు, అధ్యక్షులు మెరుగమాల శివరామకృష్ణ, బొప్పన కుటుంబ రావు, మాజీ గవర్నర్ బొగ్గవరపు తిరుపతయ్య, మున్నలూరి రామకృష్ణ, జడ్సి పొన్నూరు సత్యనారాయణ, లింగం చిట్టిబాబు, సబ్బాన రంగారావు, కె.సూరి, బ్రమ్మాజి, చింతా దుర్గా రామకృష్ణ, దిమ్మిటి శ్రీనివాస రావు, డా.కె.జోగేశ్వరరావు పాల్గొని జయప్రదం చేశారు.

# కౌంటింగ్ రోజు గొడవలు పడితే కఠిన చర్యలు తీసుకుంటాం -ఎస్ఐ షబ్బీర్ అహ్మద్



**జి.కొండూరు,మే 24 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఈ నెల 4వ తేదీన జరిగే ఎన్నికల కౌంటింగ్ రోజు గొడవలు పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటా మని స్థానిక ఎస్ఐ హెచ్చరించారు. మండలంలోని పినపాక గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.కౌంటింగ్ రోజు సంబరాలు, ర్యాలీలు, బాణసంచా కాల్చడం వంటివి చేయకూడని ఎస్ ఐ సూచించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి గొడవలకు దూరంగా ఉండాలన్నారు.గొడవలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.ఈ సదస్సు లో ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఆర్ఓబి వర్క్ నిమిత్తం విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**గుడివాడ,మే 24 (వార్తాప్రభ) :** విద్యుత్ మరమ్మత్తులు నిర్వహణ నిమిత్తం శనివారం అనగా ఈనెల 25వ తేదీన ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఆర్ఓబి వర్క్ నిమిత్తం నిలిపివేయునట్లు ఏపీఎస్‌సిఎస్‌డిఎల్ డి1 ఏఈ పి.భాను ప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణము లో కింద తెలపబడిన సత్యనారాయణపురం, పెద్దవీధి బంటుమిల్లి రోడ్డు బస్టాండ్ రోడ్ ఆటోనగర్ టిట్కో జగనన్న కాలనీ పరిసర ప్రాంతాలు లలో విద్యుత్ సరఫరా మరమ్మత్తులు చేయుటకు నిలిపివేయుచున్నాము. కావున వినియోగదారులందరూ సదరు విషయాన్ని గమనించి సహకరించాలనీ భానుప్రకాష్ కోరారు.

# జూన్ 4న ఊరేగింపులు, ర్యాలీలు రద్దు.. క్రాకర్స్‌పై నిషేధం



**విజయవాడ,మే 24 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల పరిధిలోని కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు ఇచ్చింది. జూన్ 4న ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి ర్యాలీలు, ఉరేగింపులకు అనుమతులు లేవని స్పష్టం చేసింది. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా బాణసంచా విక్రయాలు, వాడకంపై నిషేధం విధించింది. ఎవరైనా ఆంక్షలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. జిల్లాల వారీగా ఎస్పీలు ఉత్తర్వులు జారీ చేశారు. మే 13న పోలింగ్ సందర్భంగా పల్నాడు, మాచర్ల సహా పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది.మరోవైపు.. ఏపీలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. కౌంటింగ్ సమయం దగ్గర పడుతుండటంతో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. పోలింగ్ తర్వాత అల్లర్లలో పాల్గొన్న వారిపై ఫోకస్ పెట్టి గాలిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 168 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అల్లర్లకు పాల్పడుతున్న వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే పలువురిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేశారు. మద్యం బాటిళ్లను, సెల్ ఫోన్లను, వాహనాలను పెద్ద సంఖ్యలో స్వాధీనం చేసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

# బర్డ్ ఫ్లూ.. పౌల్ట్రీ ఉత్పత్తుల అమ్మకం.. దిగుమతిపై నిషేధం

**కేరళ ,మే 24 (వార్తాప్రభ) :** బర్డ్ ఫ్లూ కలవరం కేరళను వణికిస్తోంది. మానర్కాడ్ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాంతీయ కోళ్ల ఫారంలో బర్డ్ ఫ్లూ (ఏవియన్ ఫ్లూ వేరియంట్) చాలా వేగంగా వ్యాప్తి చెందినట్లు జిల్లా అధికారులు ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు కోళ్ల ఫారాలు ఉన్న ఒక కి.మీ పరిధిలో ఉన్న పెంపుడు పక్షులను వెంటనే చంపాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని కోడి, బాతు, పిట్ట, ఇతర పక్షుల పౌల్ట్రీ ఉత్పత్తుల విక్రయాలను ప్రభుత్వం ప్రస్తుతం నిషేధించింది. ఫ్లూ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైరస్‌ను నిర్వీర్యం చేసేందుకు రసాయనాలు స్ప్రే చేస్తున్నారు. కోళ్ల ఫారం నుంచి 1 నుంచి 10 కి.మీ మేర పరిధిని రెడ్ జోన్‌గా ప్రకటించామని అధికారులు పేర్కొన్నారు. కొట్టాయం జిల్లాలో చికెన్, బాతు, పిట్ట, ఇతర పక్షుల పౌల్ట్రీ ఉత్పత్తుల అమ్మకం, దిగుమతిపై అధికారులు నిషేధం విధించారు.

# ఓబీసీ లకు అండగా బిజెపీ ప్రభుత్వం..

- జ్యోతిరావు, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు నివాళులర్పించిన గుడివాడ బిజెపీ నాయకులు..



**గుడివాడ,మే 24 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి మోర్చా పిలుపుమేరకు పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ 2010 నుండి తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పక్క దేశాల నుండి వలస వచ్చిన రోహింగా ముస్లింలకు అక్రమంగా ఓబీసీ సర్టిఫికెట్లు ఇస్తూ ఉండడాన్ని స్థానిక హైకోర్టు 2010 నుండి ఇచ్చిన ఓబీసీ సర్టిఫికెట్లు రద్దు చేయడం. మమతా బెనర్జీ రాజ్యాంగాన్ని లెక్క చేయకుండా కోర్టు తీర్పు నేను అమలు చేయనని నిస్సగ్గుగా చెబుతూ ఓటు బ్యాంకు రాజకీయమే లక్ష్యంగా మతతత్వ రిజర్వేషన్లు కల్పిస్తూ ఇన్నాళ్లు అధికారంలో ఉంటూ న్యాయస్థానాల తీర్పును గౌరవించకుండా అమలు చేస్తాం అనడాన్ని ఖండిస్తూ ఓబీసీలకు అండగా బిజెపి ప్రభుత్వం ఉంటుందని కృష్ణాజిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పోలన అశోక్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గుడివాడ పట్టణం మెయిన్ రోడ్ లో గల జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు నివాళులర్పించి, స్థానిక బిజెపి ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పోసిన నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు పోలుకొండ వీరభద్రరావు, కార్యవర్గ సభ్యులు కుక్కల నాగేశ్వరావు, గుడివాడ పట్టణ అధ్యక్షులు యర్రపోతు అర్జున్ ప్రధాన కార్యదర్శి పల్లపోతు మురళీ జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు కొత్త కిరణ్ విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ గానుగుల రాజా బిజెపి ఓబీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధురాలి నోట్లో బట్టలు కుక్కి 3 తులాల బంగారాన్ని ఎత్తుకుపోయిన మాజీ మహిళా వాలంటీర్



**విజయనగరం జిల్లా,మే 24 (వార్తాప్రభ) :** వృద్ధురాలి నోట్లో బట్టలు కుక్కి 3 తులాల బంగారాన్ని మాజీ మహిళా వాలంటీర్ దోచుకెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బాడంగి మండలం ముగడ గ్రామంలోని ఓ ఇంట్లో ఒంటరిగా అచ్చెమ్మ అనే వృద్ధురాలు నివసిస్తోంది. మాజీ మహిళా వాలంటీర్ స్వాతి ఆ వృద్ధురాలి నోట్లో బట్టలను కుక్కి 3 తులాల బంగారాన్ని ఎత్తుకుపోయింది. అయితే ఆ వృద్ధురాలు మరణించిందని మహిళా వాలంటీర్ భావించింది. దొంగతనం విషయం వెలుగులోనికి రావడంతో మాజీ వాలంటీర్ స్వాతి ఉలిక్కిపడింది. సంగతి పోలీసులకు తెలియడంతో ఎస్సై జయంతి ఆమెను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ఎస్ఐ వద్ద నిజం ఒప్పుకోవడానికి మాజీ వాలంటీర్ మొండికేసింది. ఆ తరువాత ఎట్టకేలకు మాజీ వాలంటీర్ స్వాతి దొంగతనం చేసిన విషయాన్ని ఒప్పుకొని బంగారం ఇస్తానని చెప్పింది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188